ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కడప
జిల్లా వార్తలు
5
మంగళవారం 30 జనవరి 2024

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి



ఎమ్మెల్యే కన్నుపడితే కబ్జానే

- రవీంద్రనాథరెడ్డి ఐదేళ్లలో వెయ్యి కోట్లు దోచుకున్నాడు
- విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి

కమలాపురం (కడప ఎన్టీఆర్ సర్కిల్), జనవరి 29: కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథరెడ్డి కన్నుపడితే ప్రతీదీ కబ్జాకు గురవుతుందని మాజీ ఎమ్మెల్యే జి.వీరశివారెడ్డి పేర్కొన్నారు. కమలాపురం పట్టణంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే ప్రభుత్వ అండ, తన అధికారాన్ని అడ్డం పెట్టుకుని కబ్జాల ద్వారా వెయ్యికోట్లు దోచుకున్నారన్నారు. పంట పొలాలకు సాగునీరు అందించే లక్ష్యంతో సర్వారాయసాగర్ ప్రాజెక్టును నిర్మిస్తే ఆ నీరు రైతులకు ఉపయోగపడలేదని ఎమ్మెల్యే బినామీ పేర్లతో ఏర్పాటు చేసుకున్న చేపల చెరువులకు మాత్రం అందుతున్నాయన్నారు. గత ఎన్నికల ప్రచారంలో కమలాపురం రైల్వే ఓవర్ బ్రిడ్జి పూర్తి చేస్తేనే తిరిగి ఓట్లు అడుగుతానని చెప్పిన ఎమ్మెల్యే మాట తప్పారని ప్రజలు ఛీకొట్టకముందే తన పదవికి రాజీనామా చేసి రాజకీయ సన్యాసం తీసుకోవాలని అన్నారు. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఎంతో గొప్ప పాలన అందించాడని తండ్రి పేరు చెప్పి ఒక్క అవకాశం అంటూ అధికారాన్ని పొందిన వైఎస్ జగన్ రాష్ట్రాన్ని ముప్పై ఏళ్ల వెనక్కి తీసుకెళ్లాడన్నారు. ఈ దోపిడీ ప్రభుత్వానికి కాలం చెల్లిందన్నారు. షర్మిల రాకతో వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ఒక్క సీటు కూడా దక్కదన్నారు. జగన్‌రెడ్డి పరిపాలనలో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందన్నారు. ఈ తరుణంలో చంద్రబాబు అవసరం ఈ రాష్ట్రానికి ఎంతైనా ఉందన్నారు. ఇందుకోసమే తాను టీడీపీలో చేరానని వచ్చే ఎన్నికల్లో కమలాపురం నియోజకవర్గంతో పాటు జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, కడప నియోజకవర్గంలోని టీడీపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో కమలాపురం మాజీ జడ్పీటీసీ సభ్యుడు పిచ్చిరెడ్డి, నేతలు ఓబుల్‌రెడ్డి, ఖాదర్‌బాషా, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

షర్మిలపై పోస్టింగులు పెట్టడం దారుణం

- సొంత అన్న పట్టించుకోకపోవడం అన్యాయం
- పులివెందుల ఇన్‌చార్జి బీటెక్ రవి



మాట్లాడుతున్న బీటెక్ రవి

పులివెందుల టౌన్, జనవరి 29: వైఎస్ షర్మిల వైసీపీలోను, తెలంగాణలోను ఉన్నంత వరకు ఎటువంటి విమర్శలు చేయని వైసీపీ అభిమానులు ఇప్పుడు ఆమె కాంగ్రెస్‌లో చేరారు కాబట్టి ఆమె రెడ్డి కాదు, శాస్త్రి అంటూ పోస్టింగులు పెట్టడం దారుణమని, ఇంత చేస్తుంటే సొంత అన్న పట్టించుకోకపోవడం అన్యాయమని మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి అన్నారు. సోమవారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ షర్మిల ప్రతి సమావేశంలోను అన్న జగన్ మోసం చేశాడని దానికి సాక్ష్యం మా అమ్మే అని చెబుతున్నారన్నారు. కానీ షర్మిల చెప్పేవి అన్నీ అబద్ధాలు అని వైఎస్ జగన్ తల్లి విజయమ్మతో చెప్పిస్తాడని అన్నారు. ఇక 1978 నుంచి పులివెందుల నియోజకవర్గంలో రాజకీయపదవులు అనుభవిస్తూ ఇద్దరు ఆ కుటుంబం నుంచి ముఖ్యమంత్రులు అయ్యారన్నారు. ప్రస్తుతం సర్వేలన్నీ వైసీపీకి ప్రతికూలంగా వస్తుండడంతో ప్రజాదర్బార్ పేరుతో పంచాయతీల వారీగా ఒక్కొక్కరిని పిలిపించుకుని పది వేల నుంచి ఇరవై లక్షల రూపాయల వరకు గ్రావెల్ రోడ్డు పనుల కోసం అంటూ పాడా నిధులు ఇస్తున్నారన్నారు. మీరూ డబ్బు ఇవ్వండి మీ పార్టీలో చేరుతామని పలువురు అడుగుతున్నారని, తాము బత్తాయిలు అమ్మి రాజకీయం చేస్తున్నామని, అక్రమంగా సంపాదించలేదని వారిలాగా డబ్బు ఇవ్వలేమని చెప్పామన్నారు. అనంతరం మాజీపట్టణ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలో ఒక్క రూపాయి కూడా పంచకుండా, ఎన్నికల్లో ఓటర్లను ఎటువంటి ప్రలోభాలకు గురిచేయకుండా విజయం సాధిస్తే శాశ్వతంగా రాజకీయాలకు దూరంగా ఉంటామని దీనికి వైసీపీ వారు సిద్ధమా అని సవాల్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అన్నారెడ్డి ప్రసాద్‌రెడ్డి, దస్తగిరిరెడ్డి పాల్గొన్నారు.

వైసీపీలో బట్టబయలైన అంతర్గత విభేదాలు

- ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి తీరుపై ధ్వజమెత్తిన విశ్వనాథరెడ్డి
- అసమ్మతి నేతలతో సమావేశం

పోరుమామిళ్ల, జనవరి 29: బద్వేలు నియోజకవర్గంలో వైసీపీలో ఉన్న అంతర్గత విభేదాలు ఒక్కసారిగా బట్టబయలయ్యాయి. ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో కాల్వకట్ట సమీపంలోని ఆయన ఎస్టేట్‌లో బద్వేలు నియోజకవర్గస్థాయి వైసీపీ అసమ్మతి నేతల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీకి నాయకత్వం వహిస్తున్న గోవిందరెడ్డి, ఆయన అనుచరులు వ్యవహరిస్తున్న తీరుకు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు విసిగిపోయారన్నారు. ఆయన ఒంటెద్దు పోకడలతో వ్యవహరిస్తున్నపటికీ పార్టీ భవిష్యత్తు కోసం ఎంతో ఓపిక పట్టామన్నారు. 14 ఏళ్ల నుంచి ఆయన నిర్వాకంతో రాజకీయంగా, ఆర్థికంగా సామాజికంగా చెప్పలేనంత ఇబ్బందులు పడ్డామన్నారు. డాక్టర్ సుధా ఎమ్మెల్యే అయిన తరువాత తమ కార్యకర్తలకు బాధలు పెరిగాయన్నారు. అధికారంలో ఉండి కూడా ప్రతిపక్షాల వలే ఉండల్సి వచ్చిందన్నారు. ఆమె ఎమ్మెల్సీ మాటకు కట్టుబడుతూ తమను లెక్కచేయడం లేదన్నారు. ఈ విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినా అభ్యర్థిని మార్చడంలేదు, వచ్చే ఎన్నికల్లో ఆమెనే అభ్యర్థిగా నిర్ణయించారంటూ వారి అనుచరులు సంబరాలు జరుపుకున్నారన్నారు. పార్టీ ఏమైనా పర్లేదు, ఓడినా తన పంతం నెగ్గాలనే భావనతో గోవిందరెడ్డి ఉన్నారే కానీ అందరినీ కలుపుకోవాలని ఎంతమాత్రం లేదన్నారు. గెలిస్తే ఒకటి మేలు, ఓడితే రెండు మేలు అన్నట్లు తన ఇన్‌చార్జి పదవికి ఢోకా లేదనే ధీమాతో ఆయన ఉన్నారన్నారు. ఈ నెల 17న నియోజకవర్గ పరిస్థితిని సజ్జల రామక్రిష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, ఎంపీ అవినాశ్‌రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్లామని అన్నారు. ఈ సారి ఎన్నికల్లో అమోదయోగ్యమైన వ్యక్తిని పెట్టకపోతే భవిష్యత్తు కార్యాచరణ త్వరలో ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మండల అధ్యక్షులు, జడ్పీటీసీలు, మాజీ మండల అధ్యక్షులు, జడ్పీటీసీలు, మండలస్థాయి నాయకులు, 24 మంది సర్పంచ్‌లు, 20 మంది ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



పోరుమామిళ్లలో జరిగిన వైసీపీ అసమ్మతి నేతల సమావేశంలో మాట్లాడుతున్న నల్లేరు విశ్వనాథరెడ్డి

ఎన్నిసార్లు చేస్తారు.. శంకుస్థాపనలు ?

- బీజేపీతో మీ దోస్తీ.. దేనికైనా పనికివచ్చిందా..
- స్టీలు ఫ్యాక్టరీ వచ్చిందా..
- కడప-బెంగళూరు రైల్వేమార్గం వద్దంటూ లేఖ రాశారు
- మెయింటెనెన్స్ లేక అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి..
- 40 మంది ప్రాణాలు కోల్పోయారు
- కడప జిల్లా పట్ల జగనన్నకు ప్రేమ ఉందని ఎలా నమ్మాలి
- నేను పులివెందుల పులిబిడ్డను
- ఇది నా గడ్డ.. ఎవ్వరికీ భయపడను
- సీఎం జగన్‌పై షర్మిల ఘాటైన వ్యాఖ్యలు
- కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం
- తరలివచ్చిన కార్యకర్తలు





కడప, అన్నమయ్య జిల్లాల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల.. హాజరైన నేతలు, కార్యకర్తలు

(కడప - ఆంధ్రజ్యోతి): "జగనన్న ప్రతిపక్ష నాయకుడు హోదాలో ప్రత్యేక హోదా, ఇతర హామీల కోసం దీక్షలు చేశారు. కడప స్టీలు ఫ్యాక్టరీ కోసం దీక్షలు చేశారు. ఇప్పుడు జగనన్న ముఖ్యమంత్రి అయ్యారు. ఇప్పుడైనా కడపకు స్టీలు ఫ్యాక్టరీ వచ్చిందా అంటే అది కూడా రాలేదు. శంకుస్థాపనలకే పరిమితమయ్యారు. ఒకదాని తరువాత ఒకటి ఎన్నిసార్లు శంకుస్థాపనలు చేస్తారు? బీజేపీతో చెట్టాపట్టాలేసుకుని తిరుగుతున్నారు కదా. అటువంటప్పుడు మరి మీ దోస్తీ స్టీలు ఫ్యాక్టరీకైనా పనికొచ్చిందా" అంటూ జగన్ సోదరి, పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు.

సోమవారం కడప నగరశివారులో పులివెందుల రోడ్డులోని జయరాజ గార్డెన్‌లో నిర్వహించిన ఉమ్మడి వైఎస్సార్ కడప, అన్నమయ్య జిల్లాల కాంగ్రెస్ పార్టీ విస్తృత సమావేశానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ కడప జిల్లాపై దివంగత రాజశేఖర్‌రెడ్డి తన అభివృద్ధి మార్కు చూపించారన్నారు. కడప జిల్లావాసులను వైఎస్ ఎంతగానో ప్రేమించేవారన్నారు. ఓట్లేసి గెలిపించిన ప్రజల కోసం 25వేల మందికి ఉపాధి కల్పించాలన్న ఉద్దేశ్యంతో స్టీలు ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేశారన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా దాదాపు లక్షమందికి ఉపాధి వచ్చేదన్నారు. చంద్రబాబు హయాంలో 18వేల కోట్లతో స్టీలు ఫ్యాక్టరీ కోసం శంకుస్థాపన చేశారన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగనన్న కడప స్టీలు ఫ్యాక్టరీ కోసం దీక్షలు చేశారని గుర్తు చేశారు. సీఎం అయిన తరువాత స్టీలు ఫ్యాక్టరీని శంకుస్థాపనల ఫ్యాక్టరీగా మార్చుకున్నారని ఎద్దేవా చేశారు. ఒకదాని తరువాత ఒకటి ఎన్నిసార్లు శంకుస్థాపన చేస్తారని ప్రశ్నించారు. పోనీ ప్రాజెక్టు వచ్చిందా అంటే అదీ లేదు, బీజేపీతో దోస్తీ కనీసం దేనికైనా పనికి వచ్చిందా జగనన్నా అంటూ ప్రశ్నించారు. స్టీలు ఫ్యాక్టరీ తెచ్చుకోవడం కూడా చేతకాలేదంటే ఇక కడప జిల్లాపై నీకు ప్రేమ ఉందని ఎలా నిరూపించుకుంటావని ప్రశ్నించారు.

బంగారు గాజులు ఇచ్చి మట్టిగాజులు అడిగారు

రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కడప నుంచి బెంగళూరు రైల్వే లైను కోసం కేంద్రంతో మాట్లాడి నిధులు మంజూరు చేయించారని, ఆయన హయాంలోనే 25 కిమీ రైల్వే లైను పూర్తయిందని అన్నారు. అయితే జగన్ సీఎం అయిన తరువాత ఒక్క మీటరు కూడా పనిచేయలేదన్నారు. మాకు ఈ ప్రాజెక్టు అవసరం లేదు అంటూ ఒక లేఖ రాశారని, ఒక చిన్న రైల్వే లైను అడిగారని అన్నారు. ఇది బంగారు గాజులు ఇచ్చి మట్టి గాజులు తెచ్చుకున్నట్లు ఉందన్నారు. అయినా ఆ చిన్న రైల్వే లైను కూడా రాలేదన్నారు.

సర్కారు పాపాలకు ప్రజలు బలి

అన్నమయ్య ప్రాజెక్టు మెయింటెనెన్స్ చేయకపోవడం వల్లనే గేటు తెగి వరదల్లో 40మంది మృత్యువాత పడ్డారన్నారు. 450 కుటుంబాలు సర్వస్వం కోల్పోయాయని, పశువులు ఇతరత్రా కోట్లలో నష్టం జరిగిందన్నారు. వీరిని ప్రభుత్వం ఆదుకోలేదన్నారు. సర్కారు చేసిన తప్పులు, పాపాలకు ప్రజలు బలి అయిపోతే ఎలా అని ప్రశ్నించారు. కడప జిల్లా పట్ల జగన్‌కు ప్రేమ ఉందని ఎలా నమ్మడం.. ఎలా విశ్వసించడం అంటూ వైఎస్ షర్మిల మండిపడ్డారు.

జగన్‌పై నేరుగా అటాక్

నా పేరు వైఎస్ షర్మిలారెడ్డి.. నాన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి, జగనన్న పుట్టిన జమ్మలమడుగులోనే నేనూ పుట్టాను. రాష్ట్రమంతా ఒక ఎత్తు. కడప జిల్లా ఒక ఎత్తు. ఇది నా గడ్డ అంటూ షర్మిల మాట్లాడ్డంతో కార్యకర్తల నుంచి అనూహ్య స్పందన లభించింది. రాజశేఖర్‌రెడ్డి కడప జిల్లా అభివృద్ధిపై తన మార్కు చూపించుకున్నారు. మరి జగనన్న ఏం చేశారంటూ ఆమె జగన్‌పై నేరుగా అటాక్ చేశారు. రాజశేఖర్‌రెడ్డి మతతత్వ బీజేపీకి వ్యతిరేకమని, ముస్లింల కోసం 4శాతం రిజర్వేషన్ ఇచ్చారని, మరి జగనన్న బీజేపీతో చెట్టా పట్టాలేసుకుని తిరుగుతూ కడప జిల్లాకు అవసరమైన స్టీలు ఫ్యాక్టరీ, రైల్వేలైను గురించి ఎందుకు ప్రశ్నించలేదంటూ షర్మిల చేసిన వ్యాఖ్యలకు మంచి స్పందన వచ్చింది. నాది, జగనన్నది ఒకటే రక్తం. అయితే అప్పటి జగనన్న వేరు, ఇప్పటి జగనన్న వేరు అంటూ షర్మిల చేసిన వ్యాఖ్యలు జనాల్లోకి బాగా వెళ్లాయి.. స్తబ్దుగా ఉన్న కాంగ్రెస్‌లో షర్మిలా టూర్ కదలిక తీసుకువచ్చి జోష్ నింపింది. భవిష్యత్తుపై కాంగ్రెస్ శ్రేణుల్లో ఒక భరోసా వచ్చినట్లయింది.

కాంగ్రెస్‌లో కదలిక

ఉమ్మడి రాష్ట్ర విభజన తరువాత జిల్లాలో కాంగ్రెస్ క్షీణించింది. కరుడుగట్టిన కాంగ్రెస్ అభిమానులు పార్టీలో ఉన్నప్పటికీ తొమ్మిదేళ్లుగా క్యాడరులో ఊపు తీసుకురాలేకపోయారు. అయితే దివంగత రాజశేఖర్‌రెడ్డి తనయ వైఎస్ షర్మిల పీసీసీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత కాంగ్రెస్‌లో కదలిక వచ్చింది. ఇన్నాళ్లు నిర్వహించిన సమావేశాలు ఒక ఎత్తయితే, సోమవారం నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశం ఒక ఎత్తు. కార్యక్రమానికి కాంగ్రెస్ మీడియా చైర్మన్ తులసిరెడ్డి, మాజీ రాష్ట్ర అధ్యక్షుడు రఘువీరారెడ్డి, మాజీ కేంద్ర మంత్రులు పల్లంరాజు, శీలం, ఇతర ముఖ్యులు హాజరయ్యారు. సమావేశం కూడా దివంగత మాజీమంత్రి వివేకానందరెడ్డి ఫంక్షన్‌హాలులో నిర్వహించారు. కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా నుంచి భారీ సంఖ్యలో కార్యకర్తలు హాజరయ్యారు. నిన్నటిదాకా స్తబ్దుగా ఉన్న కాంగ్రెస్ నేతలు షర్మిల రాకతో ఒక్కసారిగా యాక్టివ్ అయ్యారు.

షర్మిల సమక్షంలో విజయజ్యోతి చేరిక

కడప(కలెక్టరేట్), జనవరి 29: బద్వేలు నియోజకవర్గానికి చెందిన విజయజ్యోతితో పాటు మాజీ మంత్రి రత్న సభాపతి కుమారుడు నటరాజ్‌కుమార్ ఏపీపీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. సోమవారం జయరాజ్ గార్డెన్‌లో జరిగిన సమావేశానికి వైఎస్ షర్మిల హాజరయ్యారు. ఈ సందర్భంగా వినాయక నగర్ నుంచి నగర కాంగ్రెస్ అధ్యక్షుడు విష్ణుప్రీతం రెడ్డి, మధురెడ్డిల ఆధ్వర్యంలో జయరాజ్ గార్డెన్ వరకు భారీ మోటారు బైక్ ర్యాలీ నిర్వహించి ఆమెకు ఘన స్వాగతం పలికారు. పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు గుండ్ల కుంట శ్రీరాముల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బద్వేలు మాజీ ఎమ్మెల్యే కమలమ్మ మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ఆశయాల సాధన కోసం వచ్చిన ఆడసింహం వైఎస్ షర్మిల అని కొనియాడారు. మాజీ కేంద్ర మంత్రి పల్లం రాజు మాట్లాడుతూ వైఎస్‌కు రాష్ట్ర ప్రజల బాగుకోసం ఉన్నంత తపన, మానవత్వం షర్మిలమ్మకు ఉండడం శుభ పరిణామమన్నారు. మాజీ కేంద్ర మంత్రి జేడీ శీలం మాట్లాడుతూ విభజన చట్ట హామీలను జగన్ తుంగలో తొక్కారని అన్నారు. కడప, అన్నమయ్య జిల్లాలోని 14 అసెంబ్లీ స్థానాల్లో షర్మిలమ్మ నాయకత్వంలో కాంగ్రెస్ విజయ కేతనం ఎగురవేయాలని తులసిరెడ్డి అన్నారు.

ఎన్ఎస్‌యూఐ జాతీయ విద్యార్థి నాయకుడు ధ్రువకుమార్ రెడ్డి షర్మిలకు నాగలిని బహూకరించారు. ఆరిపుల్లా ఖడ్గం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి రఘువీరా రెడ్డి, మహిళా అధ్యక్షురాలు తాంతీయ కుమారి, రాయల సీమ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, కొప్పురాజుతో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండిజకరయ్య, నజీర్ అహమ్మద్, సత్తార్, చార్లెస్, కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పుల్లయ్య, ఆర్టీఐ చైర్మన్‌లక్ష్మయ్య, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు అల్లాబకష్, నియోజకవర్గ కన్వీనర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్ ఘాట్‌లో సునీతతో కలసి షర్మిల నివాళి

వేంపల్లె, జనవరి 29: రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలతో దివంగత వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె డాక్టర్ సునీత భేటీ అయ్యారు. షర్మిల అనంతపురం జిల్లా పర్యటన ముగించుకొని ఆదివారం రాత్రి ఇడుపులపాయకు చేరుకున్నారు. సోమవారం ఉదయం 8గంటల ప్రాంతంలో వైఎస్ వివేకా కుమార్తె సునీత పులివెందుల నుంచి ఇడుపులపాయకు చేరుకున్నారు. నేరుగా షర్మిల ఉంటున్న విశ్రాంతి గదికి వెళ్లి సుమారు గంట పాటు చర్చించారు. ప్రస్తుత రాజకీయాలపై చర్చించినట్లు తెలుస్తోంది. అనంతరం ఇద్దరూ వైఎస్సార్ ఘాట్‌కు చేరుకున్నారు. అక్కడ వైఎస్ సమాధి వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. వారివెంట ఆళ్ల రామకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

డీఎల్‌తో షర్మిల భేటీ

మైదుకూరు, జనవరి 29: మాజీ మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డితో ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల భేటీ అయ్యారు. కడపలో సమావేశం అనంతరం కర్నూలు బయలుదేరిన ఆమె మార్గమధ్యంలో ఖాజీపేటలో డీఎల్‌ను ఆయన నివాసానికి తులసిరెడ్డి, రఘువీరారెడ్డితో పాటు ఆమె చేరుకొని తాజా రాజకీయాలపై చర్చించారు. అనంతరం విలేకరులతో షర్మిల మాట్లాడుతూ డీయల్ రవీంద్రారెడ్డి కాంగ్రెస్ మనిషి అని, పార్టీకి అభివృద్ధికి కృషి చేయమని అడిగేందుకు వచ్చానని తెలిపారు.



డీఎల్ రవీంద్రారెడ్డి ఇంటి వద్ద మీడియాతో మాట్లాడుతున్న వైఎస్ షర్మిల

సొంతూరికి న్యాయం చేయని జగన్.. రాష్ట్రానికి ఏంచేస్తారు?

- ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి

పులివెందుల టౌన్, జనవరి 29: సొంత నియోజకవర్గానికి న్యాయం చేయని జగన్.. రాష్ట్రానికి ఏం చేస్తారని ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి ప్రశ్నించారు. పులివెందుల నియోజకవర్గంలో జరుగుతున్న అసంబద్ధ పనులను క్షేత్రస్థాయిలో విలేకరులను పిలిచుకెళ్లి చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉందన్నారు. ముద్దనూరు నుంచి తాడికొండ చెక్ పోస్టు వరకు జాతీయ రహదారి మంజూరు అయితే భూసేకరణలో అవకతవకలు జరిగాయన్నారు. ప్రధామంత్రి గ్రామ సడక్ యోజన పథకం కింద కేంద్రం నిధులతో తారురోడ్డు మూడు సంవత్సరాల క్రితం మంజూరు అయితే ఆ పనులు చేయని కాంట్రాక్టర్‌కు జరిమానా వేశారే కానీ పనులు పూర్తి చేయలేదన్నారు. నాలుగు వందల కోట్ల రూపాయలతో లింకు రోడ్లకు నిధులు మంజూరు అయితే 80శాతం పనులు కూడా పూర్తి కాలేదన్నారు. మైక్రో ఇరిగేషన్ ద్వారా వేలకోట్లు మంజూరు చేశామని చెప్పుకొంటున్నా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అదనంగా ఒక్క ఎకరాకూ నీళ్లు ఇవ్వలేదన్నారు. రూ.650కోట్లతో పులివెందుల పట్టణంలో చేసిన సుందరీకరణ పనుల ఫలాలు ఎవరికి లాభం చేకూర్చాయో చెప్పాలన్నారు. 8వేల ఇళ్లు మంజూరు అయితే 8 ఇళ్లు కూడా పూర్తి కాలేదన్నారు. టిడ్కో ఇళ్ల నిర్మాణాల చేపట్టకపోగా లబ్ధిదారుల డిపాజిట్లను కూడా ఇవ్వకుండా వేధిస్తున్నారన్నారు. సొంత నియోజకవర్గానికి మేలు చేయని జగన్ రాష్ట్రానికి ఏమి మేలు చేస్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బొజ్జ మైసూరారెడ్డి, రమణారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న రామగోపాల్‌రెడ్డి

ఎమ్మెల్యేగారూ.. అదనపు ప్రైజ్‌మనీ ఎక్కడ?

- చెప్పిన మాట తప్పడం సబబా
- ప్రైజ్ మనీ కోసం క్రీడాకారుల నిరసన

కమలాపురం (కడప ఎన్టీఆర్‌సర్కిల్), జనవరి 29: ఎమ్మెల్యే చెప్పిన మేరకు అదనపు ప్రైజ్ మనీ ఇవ్వాలంటూ క్రీడాపోటీల్లో గెలుపొందిన టీమ్‌లు డిమాండ్ చేశాయి. ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో గెలుపొందిన టీమ్‌లకు ప్రభుత్వం ప్రకటించిన ప్రైజ్ మనీతో పాటు ప్రోత్సాహకంగా తన సొంత డబ్బు జత చేసి ఇస్తామని పోటీలు ప్రారంభించిన రోజున కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి ప్రకటించారు. నియోజకవర్గ స్థాయి పోటీల్లో గెలుపొందిన క్రికెట్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ జట్లకు ప్రభుత్వం ప్రకటించిన రూ.35వేలతో పాటు తన సొంత డబ్బులు రూ.65వేలు కలిపి లక్ష, రెండో బహుమతి కింద రూ.15వేలకు గాను రూ.35వేలు కలిపి రూ.50వేలు, మూడో బహుమతి ప్రభుత్వం ప్రకటించిన రూ.5వేలతో పాటు మరో 20వేలు జోడించి రూ.25వేలు ఇస్తామని ప్రకటించారు. సోమవారంతో పోటీలు ముగిశాయి. విజేత జట్లకు ప్రైజ్ మనీ ఇవ్వడానికి ఎమ్మెల్యే రాలేదు. ఆయన తరఫున వచ్చిన ప్రతినిధులు క్రికెట్ టీంలకు మాత్రం ఎమ్మెల్యే చెప్పిన మేరకు డబ్బులు ఇచ్చారు. మిగిలిన వారికి ఇవ్వలేదు. దీంతో వాలీబాల్, ఖోఖో, కబడ్డీ జట్ల క్రీడాకారులు మైదానంలో నిరసన తెలిపారు. అధికారులు, వైసీపీ నేతలు వీరి నిరసనను పట్టించుకోకుండా అక్కడి నుంచి వెళ్లిపోయారు.



స్టేజీ వద్ద నిరసన తెలుపుతున్న క్రీడాకారులు

మాట ఇచ్చి మోసం చేశారు..

క్రీడా పోటీలు ప్రారంభించిన రోజున ఎమ్మెల్యే రవీంద్రరెడ్డి వచ్చారు. క్రికెట్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ పోటీల్లో విజేతలకు ప్రభుత్వం ఇచ్చే దానికి అదనంగా కలిపి రూ.లక్ష, రూ.50వేలు, రూ.25వేలు ఇస్తామని ప్రకటించారు. క్రీడాకారులందరం ఉత్సాహంగా పాల్గొన్నాం. ఈరోజు ఆటలు ముగిశాయి. ఎమ్మెల్యే ప్రతినిధులు వచ్చి కేవలం క్రికెట్ జట్టుకు మాత్రమే డబ్బులు ఇచ్చారు. మాకు ఇవ్వలేదు. ఎమ్మెల్యే మాట ఇచ్చి మోసం చేశారు.

-- సాయి చరణ్, కబడ్డీ క్రీడాకారుడు, కొండపేట, చెన్నూరు మండలం

ఎన్నికలకు సన్నద్ధం కావాలి : కలెక్టర్

కడప(కలెక్టరేట్), జనవరి 29: రానున్న ఎన్నికలకు అందరూ సంసిద్ధం కావాలని కలెక్టర్ విజయమరాజు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జాయింట్ కలెక్టర్ గణేశ్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ చంద్, ఏఎస్పీ తుషార్ డూడి, డీఆర్వో గంగాధర్ గౌడ్‌లతో కలసి ఎన్నికల నిర్వహణపై నియోజకవర్గాల ఈఆర్వోలు, నోడల్ అధికారులు, పోలీసు అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల నేపథ్యంలో ఇప్పటికే ఈఆర్వోలకు, నోడల్ అధికారులకు విధులు కేటాయించామన్నారు. ఎన్నికల విధులను క్రమశిక్షణతో, బాధ్యతతో నిర్వహించాలన్నారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యంచేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు తప్పక పాటించాలన్నారు. పోలింగ్ కేంద్రాలను, రూట్‌లను స్వయంగా వెళ్లి పరిశీలించాలన్నారు. పోలింగ్ కేంద్రాల ఇంటర్నెట్, సెల్ నెట్‌వర్క్, మౌలిక సదుపాయాలు ఉండాలన్నారు. 10, ఇంటర్ పరీక్షల దృష్ట్యా ఎన్నికల శిక్షణ సెంటర్లకు ఇబ్బందులు లేకుండా విద్యాశాఖాధికారులు చూసుకోవాలన్నారు.

ఎంపీడీవోలపై కలెక్టర్ ఆగ్రహం

ప్రభుత్వ కార్యకలాపాలకు సంబంధించి వారాంతపు ప్రగతిలో వెనుకబడిన ఎంపీడీవోలపై కలెక్టర్ విజయరామరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం కలెక్టరేట్‌లోని సభా భవనంలో హౌసింగ్, జగనన్న ఆరోగ్య సురక్ష, జగనన్నకు చెబుదాం, వైద్యం, విద్య, ఎన్నికల నిర్వహణ, నాడు-నేడు పనుల పురోగతిపై క్షేత్రస్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వారాంతపు ప్రగతిలో వెనుకబడిన ఎంపీడీఓలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్ష్యాలను అధిగమించాలని, లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఏఎస్పీ తుషార్ డూడికి పదోన్నతి

కడప(క్రైం), జనవరి 29: జిల్లాలో అదనపు ఎస్పీగా పనిచేస్తున్న తుషార్ డూడి పదోన్నతిపై గుంటూరు ఎస్పీగా బదిలీ అయ్యారు. ఆయన 2022 సెప్టెంబరులో కడపకు అడిషనల్ ఎస్పీగా వచ్చారు. జిల్లాలో ఎర్రచందనం తదితర కేసులపై చురుగ్గా పనిచేశారు. ఈ నేపథ్యంలో గుంటూరు ఎస్పీగా పదోన్నతిపై బదిలీ అయ్యారు.

'మాట చెప్పి తప్పిన ఎమ్మెల్యే'

చెన్నూరు, జనవరి 29: క్రీడాకారులకు ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి ఇచ్చిన మాట తప్పారని జిల్లా తెలుగుయువత కార్యదర్శి ఆవుల పవన్‌కుమార్‌రెడ్డి, మండల ఐటీడీపీ చాంపియన్ యామల మణికంఠ అన్నారు. సోమవారం చెన్నూరులో వారు విలేకరులతో మాట్లాడుతూ క్రీడాకారులకు ప్రభుత్వమిచ్చే రూ.35వేలు ప్రైజ్ మనీకి అదనంగా మరో రూ.65వేలు కలిపి లక్ష ఇస్తామని చెప్పిన ఎమ్మెల్యే ఇప్పుడు ఆ ఊసే ఎత్తలేదన్నారు. కబడ్డి, క్రికెట్, వాలీబాల్, ఖోఖో క్రీడల్లో చెన్నూరు నుంచి ఖోఖో , కబడ్డి క్రీడాకారులు విజేతలుగా నిలిచారన్నారు. వారికి ప్రైజ్‌మనీ ఇవ్వడంలో మాట చెప్పి మడమ తిప్పారన్నారు. ముఖ్యమంత్రిగా ఆయన మేనల్లుడు జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన మాట తప్పడంలో దేశంలో నెంబర్‌వన్ అని ఇప్పుడు ఆ స్థానంలో కమలాపురం ఎమ్మెల్యే కూడా చోటు దక్కించుకున్నాడని ఎద్దేవా చేశారు.

ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న కంటైనర్ ఇరువురు మృతి



మృతి చెందిన రమణ ఆచారి, బ్రహ్మయ్య ఆచారి, రోదిస్తున్న బంధువులు

రాజంపేట టౌన్, జనవరి 29 : రాజంపేట బోయనపల్లె సమీపంలోని వైజంక్షన్ వద్ద సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు అక్కడికక్కడే మృతి చెందారు. వరుసకు బావ, బావమరిదిలు అయిన రమణ ఆచారి(52), బ్రహ్మయ్య ఆచారి (56) ఇరువురు రాజంపేట నుంచి కడప వైపు గుండ్లూరు అన్నగారిపల్లెకు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా తిరుపతి వైపు వెళుతున్న కంటైనర్ వీరిని ఢీకొంది. దీంతో ఇరువురు కింద పడిపోవడంతో తలలు పగిలి అక్కడికక్కడే మృతి చెందారు. రోడ్డుపై మృతదేహాలు చెల్లాచెదురుగా పడిపోయాయి. అదే సమయంలో రాజంపేటకు వస్తున్న టీడీపీ పార్లమెంటు అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు తన వాహనాన్ని ఆపి ఘటనాస్థలం వద్ద పోలీసులకు, 108 వాహనానికి సమాచారం అందించారు. మన్నూరు సీఐ మంజునాథరెడ్డి తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. రోడ్డుపై మృతదేహాలు పడిపోవడంతో కడప-చెన్నై ప్రధాన రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఘటనా స్థలానికి మృతుల బంధువులు చేరుకొని విలపించారు.

ఉరి వేసుకుని బాలిక ఆత్మహత్య



బడిగించల దేవి మృతదేహం

జమ్మలమడుగు, జనవరి 29: జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని బీసీ కాలనీలో సోమవారం బడిగించల దేవి (16) అనే బాలిక ఇంటిలో ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. మృతురాలు బడిగించల దేవి తల్లి పది సంవత్సరాల క్రితం చనిపోయింది. తండ్రి బడిగించల జగన్ బేల్దారి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈయనకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు సంతానం. పెద్ద కుమార్తెకు వివాహం కాగా రెండో కుమార్తె దేవి ఇంటి వద్దనే చేనేత మగ్గం నేస్తోంది. సోమవారం ఉదయం 11 గంటల సమయంలో ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. అయితే బాలిక మృతికిగల కారణాలు తెలియరాలేదు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించి విచారణ చేస్తున్నారు. బాలిక ఉరి వేసుకుని మృతి చెందిందా.. లేక ఇంటిలోకి ఎవరైనా వచ్చి ఆమెను కొట్టి ఉరి వేశారా తదితర కోణాల్లో విచారణ చేస్తున్నట్లు ఏఎస్ఐ మురళీయాదవ్ తెలిపారు.

లారీ ఢీకొని యువకుడు మృతి



కాళ్ల విశ్వ మృతదేహం

ఎర్రగుంట్ల, జనవరి 29: మండలంలోని చిలమకూరు ఐసీయల్ కాలనీ గేటు సమీపంలో సోమవారం లారీ మోటార్ సైకిల్‌ను ఢీకొన్న సంఘటనలో కాళ్ల విశ్వ (16) అక్కడికక్కడే మృతి చెందాడు. చిలమకూరు ఎస్సీ కాలనీకి చెందిన విశ్వ అతని తండ్రి రవి మోటార్‌సైకిల్‌లో ముద్దనూరు వైపు వెళుతున్నాడు. చిలమకూరు ఐసీయల్ గేటు వద్ద ముద్దనూరు వైపు నుంచి వస్తున్న లారీ ఢీకొనడంతో విశ్వ లారీ టైర్ల కిందపడ్డారు. దీంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందాడు. ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్న రవికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఏఎస్ఐ రాజారెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలించారు.

ఉరివేసుకుని మహిళ ఆత్మహత్య



ఎర్రగుంట్ల, జనవరి 29: ఎర్రగుంట్ల మహాత్మానగర్‌కు చెందిన వనం బయమ్మ (43) సోమవారం ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. బయమ్మకు ముగ్గురు సంతానం. కుటుంబ కలహాల వల్లే ఆమె ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఎస్ఐ షైను ద్దీన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలించారు.

అదృశ్యమైన తల్లి పిల్లల ఆచూకీ లభ్యం

చిన్నమండెం, జనవరి 29: మండలంలోని చాకిబండ కుమ్మరపల్లెకు చెందిన భార్గవి తన ముగ్గురు పిల్లలతో ఈనెల 23వ తేదీ అదృశ్యమైన విషయం తెలిసిందే. భార్గవి తల్లి కృష్ణవేణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఎస్ఐ రమేశ్‌బాబు వీరి ఆచూకీ కనుగొన్నట్లు ఎస్ఐ రమేశ్‌బాబు తెలిపారు. భర్త తరఫు బంధువులతో మనస్పర్థలు వచ్చి మనస్థాపంతో భార్గవి ఇంటి నుంచి వెళ్లిపోయిందన్నారు. మన స్పర్థలను పరిష్కారం చేసుకోవాలి కానీ, ఇంటి నుంచి వెళ్లిపోవడం సరైన పద్ధతి కాదన్నారు. భార్గవి వెళ్లిపోవడానికి సహకరించి తరువాత ఏమి తెలియనట్లుగా పోలీసులకు ఫిర్యాదు చేసిన భార్గవి తల్లి కృష్ణవేణికి ఎస్ఐ కౌన్సిలింగ్ ఇచ్చి ఇంటికి పంపినట్లు తెలిపారు.

నిర్లక్ష్యం ఖరీదు... గేటు మీదపడి చిన్నారి మృతి



చిన్నారి మృతికి కారణమైన గేటు, మృతి చెందిన సాకేత్ అభినవ్‌రెడ్డి

పులివెందుల రూరల్, జనవరి 29: అభం శుభం తెలియని ఆ చిన్నారికి మృత్యువు ముందుందని తెలియదు. ఆడుకునేందుకు వెళ్లిన పదినెలల బాలుడిపై ఆలయం గేటు మీదపడడంతో మృత్యువాతపడ్డాడు. గేటు ఏర్పాటులో నిర్లక్ష్యమే చిన్నారి బాలుడు మృతికి దారితీసింది. ఆదివారం సాయంత్రం పులివెందులలో ఈ హృదయవిదారక ఘటన జరిగింది. చిన్నారిని చూసి వారు అయ్యోపాపం అంటూ ఆవేదన చెందారు. బాలుడి బంధువులు, తల్లిదండ్రుల వివరాల మేరకు...పట్టణంలోని గజ్జల అశోక్‌రెడ్డి, హిమజల కుమారుడు సాకేత్ అభినవ్‌రెడ్డి. ఆదివారం సాయంత్రం వాకింగ్ చేస్తూ సేదతీరేందుకు శ్రీమహాలక్ష్మి ఆలయం కాంపౌండ్ వద్ద కూర్చున్నారు. వారి కుమారుడు పది నెలల సాకేత్ అభినవ్‌రెడ్డి ఆడుకుంటూ గేటును పట్టుకోవడంతో అది ముందుకు రోల్ అయి ఒక్కసారిగా చిన్నారిపై పడింది. తీవ్రంగా గాయపడిన చిన్నారిని హుటాహుటిన స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం కడపకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి 8:30 గంటల ప్రాంతంలో మృతిచెందాడు. ఈ సంఘటనపై బాలుని బంధువులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సాధారణంగా రోలింగ్ గేట్ ఏర్పాటుచేసేటపుడు పూర్తిస్థాయిలో రెండు వైపుల స్టాపింగ్ కీ ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. అటువంటి పనులు ఇక్కడ చేయకపోవడంతో అభం శుభం తెలియని బాలుడు మృతిచెందినట్లు తెలిపారు.

రాజోలి ముంపువాసులను నిండా ముంచిన జగన్

- జమ్మలమడుగు టీడీపీ ఇన్‌చార్జి భూపేష్‌రెడ్డి
- పాదయాత్రకు భారీగా హాజరైన టీడీపీ శ్రేణులు



పాదయాత్రగా వస్తున్న భూపేష్‌రెడ్డి, నాయకులు

పెద్దముడియం, జనవరి 29 : రాజోలి ముంపువాసులను జగన్ సర్కారు నిండా ముంచిందని టీడీపీ ఇన్‌చార్జి భూపేష్‌రెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు లింగారెడ్డి విమర్శించారు. పెద్దముడియం మండలంలో సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు రాజోలి ముంపువాసులకు మద్దతుగా భూపేష్‌రెడ్డి పాదయాత్ర ప్రారంభించారు. మొదట పెద్దముడియం గ్రామంలో టీడీపీ కార్యాలయం ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని గ్రామదేవతల ఆలయాల్లో పూజలు చేశారు. ఈ సందర్భంగా భూపేష్‌రెడ్డి ఇతర టీడీపీ నాయకులకు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం భూపేష్‌రెడ్డి పెద్దముడియం నుంచి పాదయాత్ర ప్రారంభించారు. పెద్దముడియం, పాలూరు, చిన్నముడియం, గరిశలూరు మీదుగా భారీ జనసందోహం మధ్య నెమ్మళ్లదిన్న గ్రామానికి పాదయాత్ర చేరుకుంది. నెమళ్లదిన్నె గ్రామంలో జరిగిన బహిరంగసభలో భూపేష్ మాట్లాడుతూ సొంత జిల్లా సీఎం అయి ఉండి కూడా రాజోలి విషయంలో రైతులను నిండా ముంచాడని, గండికోట నిర్వాసితులకు అన్యాయం చేశాడని విమర్శించారు. టీడీపీ ప్రభుత్వం వస్తే ముంపువాసులకు మెరుగైన ప్యాకేజీ తెప్పిస్తామని టీడీపీ అధినేతచంద్రబాబు కూడా ముంపువాసులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చాడని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సమరానికి సిద్ధం కావాలని టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. లింగారెడ్డి మాట్లాడుతూ ఈ సైకో ప్రభుత్వాన్ని సాగనంపాలని రైతులకు అన్నివిధాల అన్యాయం చేశాడని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రమణారెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు శివనాథరెడ్డి, నారాయణరెడ్డి, మండల నాయకులు రామసుబ్బారెడ్డి, చక్రపాణిరెడ్డి, హుసేన్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, వెంకటేశ్‌రెడ్డి, ఇతర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బీసీలు సంఘటితంగా పోరాడాలి

- రాజ్యసభ సభ్యుడు క్రిష్ణయ్య

కడప(రూరల్) జనవరి 29 : బీసీలు సంఘటితంగా పోరాడినప్పుడే హక్కులను సాధించుకోగలమని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.క్రిష్ణయ్య పేర్కొన్నారు. ఏపీ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జడ్పీ సమావేశ మందిరంలో సోమవారం 2024 డైరీ, క్యాలండర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించి 76 సంవత్సరాలు అయినప్పటికీ ఇప్పటికీ బీసీలకు రాజ్యాంగపరమైన హక్కులు రాకపోవడం దారుణమన్నారు. చాలా మంది బీసీలకు ఫీజురీయింబర్స్‌మెంట్ అందడం లేదన్నారు. బీసీల్లో రాజకీయ చైతన్యం రావాలన్నారు. దేశంలో సామాజిక వివక్షత, ఆర్థిక అసమానతలు పోవాలంటే బీసీ విద్యావంతులు, ఉద్యోగులు నాయకత్వ బాధ్యతను చేపట్టాలన్నారు. కార్యక్రమంలో విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీరభద్రయ్య, రామకృష్ణ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్, నాయకులు చిన్నబాబు, మురళీమోహన్, చలపతి, గంగాదర్‌రావు, జెన్‌కో అధ్యక్ష, కార్యదర్శులు విశ్వరూపచారి, కోదండరామ్ పాల్గొన్నారు.

ఎర్రగుంట్లకు తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్

ఎర్రగుంట్ల, జనవరి 29: ఎర్రగుంట్లకు తమిళ సూపర్‌స్టార్ రజనికాంత్ సోమవారం వచ్చారు. ఆయన జువారి సిమెంట్ ఫ్యాక్టరీలోని గెస్ట్ హౌస్‌లో రెస్ట్ తీసుకుంటున్నారు. మంగళవారం ఉదయం నిడుజువ్వి పరిసరాల్లోని గనుల్లో జరిగే షూటింగ్‌లో పాల్గొనేందుకు వచ్చినట్లు సమాచారం. అయితే ఆయన్ను కలిసేందుకు ఎవ్వరికీ అనుమతిలేదని రజనీకాంత్ వ్యక్తిగత సిబ్బంది తెలిపారు. ఆయన రాక సందర్భంగా భద్రతను ఏర్పాటు చేశారు.

వైయస్ఆర్ ఈయుకి బైబై చెప్పిన ఆర్టీసీ జోనల్ వర్క్‌షాపు ఉద్యోగులు



ఈ.యూ తీర్థం పుచ్చుకున్న దృశ్యం

కడప (మారుతీనగర్) జనవరి 29: కడప నగర శివారు ప్రాంతంలో గల ఆర్టీసీ జోనల్ వర్క్‌షాపులో వైయస్ఆర్ ఎంప్లాయిస్ అసోసియేషన్‌కు చెందిన ఉద్యోగులంతా మూకుమ్మడిగా ఆ అసోసియేషన్‌కు సోమవారం రాజీనామాలు సమర్పించారు. అనంతరం నాన్ ఆపరేషన్ రీజనల్ కార్యదర్శి ఎస్.అంకిరెడ్డి ఆధ్వర్యంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో ఆర్టీసీ జోనల్ వర్క్‌షాపు తాలూకు కాంప్లెక్స్‌లో ఏకైక యూనియన్‌గా ఎంప్లాయిస్ యూనియన్ నిలిచింది. ఈ సందర్భంగా ఎస్.అంకిరెడ్డి మాట్లాడుతూ నిబద్ధతకు నిలువుటద్దంగా నిలిచిన ఎంప్లాయిస్ యూనియన్‌లో చేరిన జోనల్ వర్క్‌షాపు ఉద్యోగుల సేవలకు తగిన గుర్తింపుతో పాటుగా గౌరవం దక్కేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు జీవీ నరసయ్య, నాగరాజు, రంగనాథ్, జోనల్ నాయకులు రాజశేఖర్, నారాయణ, రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రవినాయక్, తదితరులతో పాటు మూడు యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు, కాంప్లెక్స్ ఉద్యోగులు పాల్గొన్నారు.

పర్యావరణ విద్య పరీక్షలు తప్పనిసరిగా రాయాలి



మాట్లాడుతున్న జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కృష్ణయ్య

రాయచోటిటౌన్, జనవరి 29: ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు ఫిబ్రవరి 2, 3వ తేదీల్లో జరగబోయే నైతిక మానవ విలువలు, పర్యావరణ విద్య అనే అంశాలపై జరిగే పరీక్షలను తప్పనిసరిగా రాయాలని ఇంటర్మీడియట్ విద్య అన్నమయ్య జిల్లా అధికారి కృష్ణయ్య పేర్కొన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, సోషియల్ వెల్ఫేర్, మోడల్ స్కూల్, రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలు, ప్రైవేటు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌లకు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పర్యావరణ విద్య, నైతిక, మానవ విలువలు సబ్జెక్ట్ విధిగా రాయాల్సి ఉంటుందన్నారు. ఫిబ్రవరి 2న నైతిక, మానవ విలువలు పరీక్ష, ఫిబ్రవరి 3వ తేదీ పర్యావరణ విద్య అంశంపై పరీక్ష జరుగుతుందన్నారు. ప్రశ్నాపత్రం ఇంటర్మీడియట్ బోర్డు జ్ఞానభూమి లాగిన్‌లో ఉంటుందన్నారు. మూల్యాంకనం సమీప కళాశాల అధ్యాపకులచే జరపుతారన్నారు. పరీక్ష అనంతరం అదే రోజు విద్యార్థుల మార్కులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఆన్సర్ పేపర్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కార్యాలయంలో అందజేయాలన్నారు. ఈ రెండు పరీక్షల్లో ఎలాంటి అవకతవకలు లేకుండా పరీక్షలు నిర్వహించాలని ఆయన ఆయా కళాశాల ప్రిన్సిపాల్స్‌ను ఆదేశించారు.

పోటీ ప్రపంచాన్ని ఎదుర్కోవడానికి విద్యార్థి దశ కీలకం

- పరీక్షపే చర్చకు ప్రతి స్పందన సఫల్తాకా రస్తా
- నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్ శరణి



మాట్లాడుతున్న నారాయణ విద్యాసంస్థల డైరక్టరు శరణి

కడప (ఎర్రముక్కపల్లె), జనవరి 29: పోటీ ప్రపంచాన్ని అధిగమించాలంటే విద్యార్థి దశ కీలకమైనదని నారాయణ విద్యాసంస్థల డైరెక్టరు శరణి అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ రూపొందించిన పరీక్షపే చర్చ కార్యక్రమానికి ప్రతి స్పందనగా నారాయణ విద్యాసంస్థలు సఫల్తాకా రస్తా కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు. విద్యార్థులకు గుణాత్మక విద్యతో పాటు దిశ నిర్దేశం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అలాగే విద్యార్థుల్లో సావర్థ్యాలను పెంచుకునేందుకు ఇదో చక్కటి అవకాశమని సూచించారు. సోమవారం కడప నగరం బీఎస్ఆర్ ఫంక్షన్‌హాలులో నారాయణ విద్యాసంస్థల ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు సఫల్తాకా రస్తా కార్యక్రమం నిర్వహించారు. అకడమిక్ ఎక్సలెన్స్ సమగ్రాభివృద్ధిని పెంపొందించడానికి అంకితమై వినూత్నమైన సఫల్తాకా రస్తా సక్సెస్ విజయవంతమైన రెండో ఎడిషన్‌ను సగర్వంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం ఈ ఈవెంట్‌ను భారతదేశమంతటా విస్తరించడం జరిగిందని చెప్పారు. అనంతరం విద్యార్థుల సందేహాలు పరిష్కరించడానికి, విషయాలపై స్పష్టత అందించేందుకు చర్చ నిర్వహించారు. అంకితమైన కెరీర్‌గైడెన్స్ ద్వారా విద్యార్థులు వారి భవిష్యత్తు కోసం ప్లాన్ చేస్తున్నప్పుడు వారికి ఎదురవుతున్న అనేక సమస్యలపై కూలంకుషంగా విద్యార్థులకు వివరించారు. అలాగే సఫల్తాకా రస్తా కార్యక్రమమే కాకుండా భావి లక్ష్యాలు నిర్దేశించేందుకు ఇదోక గొప్ప వేదిక అన్నారు. విద్యార్థులకు తమ స్థాయిని మెరుగు పరచుకోవడానికి విజయం వైపు మార్గాలను సుగమం చేసేందుకు ఇదోక సువర్ణఅవకాశమన్నారు. కార్యక్రమంలో ఏజీయంలు రాజు, శ్రీనివాస్, శంకర్‌రెడ్డి, నజీర్, ఆర్ఐలు రామక్రిష్ణ, శర్మ, కిరణ్‌కుమార్, మల్లిఖార్జున, ఆర్అండ్‌డీ హెడ్‌లు నరేష్, కోఆర్డినేటర్లు ప్రిన్సిపాళ్లు, ఇన్‌చార్జ్‌లు, ఏవోలు, అధ్యాపకబృందం పాల్గొన్నారు.

9 వికెట్ల తేడాతో ఆంధ్రా జట్టు విజయం



ధరణికుమార్ నాయుడు (ఆంధ్రాజట్టు), దీపక్ యాదవ్ (ఛత్తీస్‌గఢ్)

కడప (స్పోర్ట్స్), జనవరి 29: కల్నల్ సీకేనాయుడు మల్టీడే క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా నగర రిమ్స్ సమీప వైఎస్ రాజారెడ్డి ఏసీఏ క్రికెట్ స్టేడియంలో ఆంధ్రా-ఛత్తీస్‌గఢ్ జట్ల మధ్య జరుగుతున్న క్రికెట్ మ్యాచ్ ఆంధ్రా జట్టు సోమవారం 9 వికెట్ల తేడాతో విజయం సాధించింది. వివరాల్లోకి వెళితే.... టాస్ నెగ్గిన ఛత్తీస్‌గఢ్ జట్టు (ఆదివారం) తొలుత బ్యాటింగ్‌కు దిగి 46.2 ఓవర్లలో కేవలం 152 పరుగులకు ఆలౌట్ అయిన సంగతి తెలిసిందే. ఆంధ్రా జట్టు బౌలింగ్ విభాగంలో టి.విజయ్ 5 వికెట్లు పడగొట్టగా మరో బౌలర్ వాసు 3 వికెట్లు పడగొట్టి స్వల్ప స్కోర్‌కే ఛత్తీస్‌గఢ్ జట్టును కట్టడిచేశారు. తదుపరి బ్యాటింగ్‌కు దిగిన ఆంధ్రాజట్టు మొదటిరోజు ఆట ముగిసే సమయానికి 46 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 199 పరుగులు చేసింది. దీంతో ఆంధ్రా జట్టుకు మొదటి ఇన్నింగ్స్‌లో 47 పరుగుల ఆధిక్యత లభించింది. ఇందులో ధరణికుమార్‌నాయుడు 82 పరుగులతో, వాసు 36 పరుగులతో నాటౌట్‌గా క్రీజ్‌లో నిలిచారు. ఓవర్‌నైట్ స్కోర్ 82 పరుగులతో సోమవారం తిరిగి బ్యాటింగ్‌కు దిగిన ఆంధ్రా జట్టు మరో 9.3 ఓవర్లపాటు మొత్తంగా 55.3 ఓవర్లు బ్యాటింగ్ చేసి 239 పరుగులకు ఆలౌట్ అయింది. ధరణికుమార్ నాయుడు (బ్యాటర్) 88 పరుగులు, వాసు (బ్యాటర్) 52 పరుగులు చేశారు. కాగా ఛత్తీస్‌గఢ్ బౌలింగ్ విభాగంలో దీపక్ యాదవ్ (బౌలర్) 7 వికెట్లు పడగొట్టడం విశేషం. తదుపరి రెండో ఇన్నింగ్స్‌కు దిగిన ఛత్తీస్‌గఢ్ జట్టు కేవలం 23 ఓవర్లలోనే 99 పరుగులు చేసి చేతులెత్తేసింది. దీంతో ఛత్తీస్‌గఢ్ జట్టుకు 12 పరుగుల స్వల్ప స్కోర్ మాత్రమే ఆధిక్యత లభించింది. విజయమే ధ్యేయంగా రెండో ఇన్నింగ్స్‌కు దిగిన ఆంధ్రాజట్టు 2.2 ఓవర్లలో 1 వికెట్ కోల్పోయి 13 పరుగులు చేసి విజయకేతనం ఎగురవేసింది

విద్యుదుత్పత్తిలో అత్యుత్తమ ఫలితాలు

- ఆర్టీపీపీకి అవార్డు
- ఘనస్వాగతం పలికిన ఉద్యోగులు



సీఈకి మెమెంటోను అందజేస్తున్న దృశ్యం

ఎర్రగుంట్ల, జనవరి 29: మండలంలోని కలమల్ల గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న డాక్టర్ ఎంవీఆర్ ఆర్టీపీపీకి ఏపీ జెన్‌కో విద్యుదుత్పత్తిలో అత్యుత్తమ ఫలితాలను సాధించినందుకు అవార్డును గెలుచుకుంది. రిపబ్లిక్ డే రోజున ఆర్టీపీపీ సీఈ నాగరాజు జెన్‌కో ఎండీ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. సోమవారం ఆయనకు ఆర్టీపీపీ ఉద్యోగులు, కార్మికులు, కాలనీవాసులు, విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. కాలనీ ఫౌంటేన్ నుంచి ప్లాంటు వరకు ర్యాలీ కొనసాగించారు. అనంతరం కాన్ఫరెన్స్ హాల్లో ప్రత్యేక సమావేశం నిర్వహించి అవార్డుపై ప్రసంగించారు. అందరి కృషి వల్లే ఈఅవార్డు దక్కిందని అధికారులు పేర్కొన్నారు. ఈ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఆర్టీపీపీ ఎస్ఈలు, డీఈలు, ఇతర అధికారులు, అన్ని యూనియన్స్‌కు చెందిన నాయకులు, ఉద్యోగ కార్మికులు పాల్గొన్నారు.

రహదారి భద్రత అందరి బాధ్యత



రోడ్డు భద్రతపై వివరిస్తున్న అటవీశాఖ అధికారి సందీప్ రెడ్డి

సికెదిన్నె, జనవరి 29: రహదారి భద్రత అందరి బాధ్యత అని జిల్లా అటవీశాఖ అధికారి టీవీ సందీప్‌రెడ్డి తెలిపారు. ఉపరవాణాశాఖ కార్యాలయం ఊటుకూరులో డాక్టర్ తేజ ఆధ్వర్యంలో పుష్పగిరి ఐ ఆస్పత్రి వారి సహకారంతో డ్రైవర్లకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్లు వాహనాలు నడిపేటప్పుడు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలన్నారు. డ్రైవర్ చేతిలో ఎంతో మంది ప్రాణాలు ఆధారపడి ఉంటాయని.. ఏమాత్రం ఒంట్లో నలతగా ఉన్నా డ్రైవింగ్ చేయరాదన్నారు. వేగాన్ని అదుపులో ఉంచుకుని వాహనాన్ని నడపడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చన్నారు. ఒక వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మరణిస్తే అతని కుటుంబం మొత్తంపై ప్రభావం చూపుతుందని.. కుటుంబమంతా రోడ్డుపాలు అవుతుందన్నారు. ప్రతి ఒక్కరు రహదారి భద్రతపై శ్రద్ధ చూపాలన్నారు. ఉపరవాణా కమిషనర్ నీలాప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షితంగా గమ్యస్థానం చేరుకోవడంతోపాటు ఇతరులు సురక్షితంగా గమ్యస్థానాలు చేరుకునే విధంగా చూడాలన్నారు. అందుకు రోడ్డు భద్రత నియమాలే శ్రీరామ రక్షగా ఉపయోగపడుతాయన్నారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు కంటి వైద్య, ఇతర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు ప్రసాద్, లక్ష్మిప్రసన్న, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సైబర్ సెక్యూరిటీపై అవగాహన అత్యంత ఆవశ్యకం



మాట్లాడుతున్న ప్రొఫెసర్ వాసంతి రాజేంద్రన్

కడప (ఎర్రముక్కపల్లె), జనవరి 29 : ఆన్‌లైన్ సామాజిక మాధ్యమాలను విస్తృతంగా వినియోగిస్తున్న యువతకు సైబర్ సెక్యూరిటీ పట్ల అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఉందని రాజీవ్‌గాంధీ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యూత్ డెవలప్‌మెంటు కెపాసిటీ బిల్డింగ్ విభాగాధిపతి ప్రొఫెసరు వాసంతి రాజేంద్రన్ అన్నారు. తమిళనాడు శ్రీపెరుంబుదూర్ రాజీవ్‌గాంధీ నేషనల్ ఇనిస్టిట్యట్ ఆఫ్ యూత్ డెవలప్‌మెంటు భారత ప్రభుత్వ యువజన క్రీడల వ్యవహారాల మంత్రిత్వశాఖ వైవీయూ ఎన్ఎస్ఎస్ సమన్వయ కర్త వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీపై యువతకు అవగాహన కల్పించే దిశగా మాస్టర్ ట్రైనర్లకు మూడురోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈసందర్భంగా వాసంతి రాజేంద్రన్ మాట్లాడుతూ ప్రస్తుత సాంకేతిక యుగం లో సమాజాన్ని సైబర్ క్రైం నుంచి రక్షించే దిశగా కృషి చేయాలన్నారు. ప్రధానంగా యువత డిజిటల్ పరికరాలు ఉపయోగిస్తూ ఇంటర్నెట్ సామాజిక మాధ్యమాల్లో ఎక్కువ సమయం వెచ్చిస్తున్నందు వల్ల సైబర్ సెక్యూరిటీ పట్ల అవగాహన అవసరమన్నారు. దీంతో పాటు మరి కొన్నిసూచనలను తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవోలు ప్రొఫెసర్ అనిత, ఎస్పీ వెంకటరమణ, డాక్టర్ సునీత, డాక్టర్ శ్రీనివాసరావు, కె.లలిత, రాజగోపాల్‌రెడ్డితో పాటు వివిధ డిగ్రీ జూనియర్ కళాశాలల ఎన్ఎస్ఎస్ పీవోలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి



బాధితుల సమస్యలు వింటున్న కలెక్టర్

కడప(కలెక్టరేట్), జనవరి 29: వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంలో జరిగే స్పందన కార్యక్రమంలో అర్జీలు సమర్పించే బాధితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ విజయరామరాజు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన హాల్లో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమం జరిగింది. జిల్లా నలుమూలల నుంచి ప్రజలు తరలివచ్చి తమ విన్నపాలను కలెక్టర్, జాయింట్ కలెక్టర్, అధికారులకు విన్నవించారు. జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, డీఆర్వో గంగాధర్‌గౌడ్, యదుభూషణ్‌రెడ్డి, ప్రత్యూషలు హాజరై ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పారదర్శకంగా విచారణ చేపట్టి.. అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారాలు ఉండాలన్నారు.

ఫిర్యాదులపై సత్వరం స్పందించాలి

కడప (క్రైం), జనవరి 29 : బాధితులు పోలీసుశాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని అదనపు ఎస్పీ (అడ్మిన్) తుషార్ డూడీ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఎస్పీ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ (అడ్మిన్) తుషార్ డూడి స్పందన కార్యక్రమంలో బాధితులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. స్పందన ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. సైబర్ క్రైం బారిన పడ్డ బాధితుల ఫిర్యాదు మేరకు సంబంధిత పోలీసు అధికారులకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ప్రజలకు సైబర్ క్రైంకు సంబంధించి ఎలాంటి సమస్య ఉన్నా ఆన్‌లైన్ వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.సైబర్ క్రైం.గౌ.ఇన్ ద్వారా నేషనల్ సైబర్ క్రైం రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్‌సీఆర్‌పీ)లో మరియు టోల్ ఫ్రీ నెంబరు 1930కు ఫిర్యాదు చేయవచ్చని ప్రజలకు అదనపు ఎస్పీ సూచించారు.

టీడీపీ పాలనలోనే ముస్లిం మైనార్టీలకు న్యాయం

● పార్టీ నేతలు శ్రీనివాసరెడ్డి, మాధవీరెడ్డి



టీడీపీలోకి ఆహ్వానిస్తున్న పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, కడప నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాధవీరెడ్డి

కడప (ఎర్రముక్కపల్లె), జనవరి 29 : టీడీపీ హయాంలోనే ముస్లిం మైనార్టీ వర్గాలకు న్యాయం జరిగిందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి, కడప నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాధవీరెడ్డి తెలిపారు. సోమవారం కడప నగరం 34వ డివిజన్‌లో ముస్లిం సోదరులు భారీగా టీడీపీలో చేరారు. వారికి శ్రీనివాసరెడ్డి, మాధవీరెడ్డిలు టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. టీడీపీ హయంలో ఎన్నో సంక్షే కార్యక్రమాలు ప్రవేశపె డితే వాటిని జగన్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. వైసీపీ వారు సిద్ధం అని ప్రచారం చేస్తున్నారు, అయితే అంజద్‌బాషా దేనికి సిద్ధమని ప్రశ్నించారు. భూకబ్జాలకా, దౌర్జన్యాలకా, కమిషన్లకా అని పేర్కొన్నారు. అంజద్‌బాషా చరిత్ర ప్రజలకందరికీ తెలుసని, తన అవినీతి చిట్టా మొత్తం బయటికి తీస్తామన్నారు. కాల్వలు, రోడ్లు కూడా వేయించలేని పరిస్థితుల్లో ఉప ముఖ్యమంత్రి ఉన్నారంటే పరిస్థితి ఎలా ఉందో ప్రజలకు అర్థమవుతుందన్నారు. చంద్రబాబు సీఎం అయితే ముస్లింలకు సంక్షేమ పథకాలు అందుతాయని, అలాగే వారికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు సానపురెడ్డి శివకొండారెడ్డి, కరీముల్లా, షఫీవుల్లా ఖాన్, అక్రం, ఖాజా, ఇలియాస్, పఠాన్, ఇర్ఫాన్, గయాజ్ , ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

26వ డివిజన్‌లో...

కడప నగరం 26వ డివిజన్‌లో సోమవారం బాబు ష్యూరిటీ భవిష్యత్తుగ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, ఇన్‌చార్జ్ మాధవీరెడ్డి హాజరై ఇంటింటికీ కరపత్రాలు అందించారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక చేపట్టబోయే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సూపర్ సిక్స్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మాసాపేట శివ, శివకొండారెడ్డి, శంకర్, జయకుమార్, మౌనిక, ప్రతాప్, సుబ్బరాయుడు, అనిల్, విశ్వ పాల్గొన్నారు.

రెండు నెలలు కష్టపడండి.. భవిష్యత్తు టీడీపీదే

● బీటెక్ రవి సమక్షంలో టీడీపీలో చేరిక


వేంపల్లె: బీటెక్ రవి సమక్షంలో టీడీపీలో చేరుతున్న దృశ్యం

వేంపల్లె, జనవరి 29: రెండు నెలలు గట్టిగా పార్టీ కోసం కష్టపడి పనిచేయండి టీడీపీ అధికారంలోకి వస్తుంది ఐదేళ్లు ప్రశాంతంగా జీవిద్దాం అని మాజీ ఎమ్మెల్సీ బీటెక్‌రవి వ్యాఖ్యానించారు. వేంపల్లెలోని రాజీవ్‌నగర్ కాలనీలో వైసీపీ నుంచి కాటం గంగయ్య, దేరంగుల గిరి, షేక్ మాబాష, మాబు హుస్సేన్, గోగుల మురళి, సాదక్‌వలితదితర పలు కుటుంబాలు టీడీపీలో చేరాయి. బీటెక్ రవి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు రాజీవ్‌నగర్ కాలనీలో బీటెక్ రవికి ఘనస్వాగతం లభించింది. హారతులుపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందని భరోసాఇచ్చారు. రాబోవు రోజులు కీలకమైనవని ప్రతి ఒక్కరు పార్టీ కోసం చిత్తశుద్ధితో పనిచేయాలని పిలుపునిచ్చారు. మండల పరిశీలకులు రఘునాథరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఆర్వీ రమేష్‌మండల కన్వీనర్ మునిరెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షబ్బీర్, జిల్లా ఉపాధ్యక్షులు రామగంగిరెడ్డి, వక్ఫ్ బోర్డు మాజీ డైరెక్టర్ దర్బార్, మండల ఉపాధ్యక్షులు భద్ర, పాములూరు చంటి, మైనార్టీ కన్వీనర్ తెలంగాణ వలి, దేవస్థాన మాజీ చైర్మన్లు జయచంద్రారెడ్డి, రమణ, మహమ్మద్, డక్కా రమేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీని గెలిపించండి : బీటెక్ రవి

పులివెందుల టౌన్, జనవరి 29: రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీని గెలిపించాలని నియోజకవర్గ ఇన్‌చార్జి బీటెక్ రవి అన్నారు. సోమవారం మున్సిపాలిటీలోని పుల్లారెడ్డి ఆసుపత్రి ప్రాంతం, బయమ్మతోట, సీయోనుపురం, అహోబిలాపురంలో బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. బీటెక్‌రవితో పాటు ఆయన సతీమణి లతారెడ్డి ఇంటింటికి వెళ్లి మేనిఫెస్టోలోని పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో రాజ్యాంగ విలువలు లేవు

● ఒక్క బెయిలు కోసం రాష్ట్రాన్నే తాకట్టు ● ఏకపక్షంగా జగన్ నిర్ణయాలు ● ఎమ్మెల్సీ రామచంద్రయ్య


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రాంచంద్రయ్య

కడప (ఎడ్యుకేషన్)జ జనవరి 29 : వైసీపీ ప్రభుత్వంలో రాజ్యాంగ విలువలు లేవని ఎమ్మెల్సీ రామచంద్రయ్య అన్నారు. ఒక్క బెయిలు కోసం జగన్ రాష్ట్రాన్నే తాకట్టుపెట్టారని ఆరోపించారు. ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం దౌర్భాగ్యమన్నారు. సోమవారం కడప నగరం తన స్వగృహంలో ఆ యన విలేకరులతో మాట్లాడుతూ రా ష్ట్రంలో శ్మశానాలు కూడా వైసీపీ నేత లు కబ్జా చేస్తున్నారన్నారు. ఏపీలో ప్రజలు ప్రభుత్వాన్ని ఖర్మగా భావిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి ప్రభుత్వంలో కొనసాగకూడదనే వైసీపీ నుంచి వైదొలిగానన్నారు. వైసీపీ భజన పరులు తనపై విమర్శలు చేయడం తగదని సూచించారు. ప్రజలు వైసీపీ గురించి ఏమనుకుంటున్నారో ఇంటెలిజెన్స్ ద్వారా తెలుసుకోవాలని చెప్పారు. ప్రజాసామ్య లక్షణాలు జగన్‌కు లేవని, కౌన్సిల్‌లో రాజ్యాంగపరంగా నడుచుకుంటానని ప్రమాణం చేశానని తెలిపారు. తనకు వైసీపీ ప్రభుత్వం నోటీసులు ఇచ్చిందని, ఇద్దరు ముగ్గురు భజనపరులను జగన్ ప్రోత్సహిస్తున్నారన్నారు. గత ఐదేళ్లుగా అవినీతిని జగన్ ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. జగన్‌పై సర్వే రిపోర్టులు తెచ్చుకుంటే తన పరిస్థితి రాష్ట్రంలో ఎలా ఉందో అర్థమవుతుందన్నారు. ఇవన్నీ చూసి ఓర్వలేక పార్టీలో ఇమడలేక రాజీనామా చేశానన్నారు. కౌన్సిల్‌కు రాజీనామా చేయాలంటే కొన్ని విధానాలు, నియమాలు ఉన్నాయని దాని ప్రకారం నడుచుకోక తప్పదని తెలిపారు. చిన్న కు టుంబం నుంచి వచ్చిన వ్యక్తిని అని రాజకీయ జీవితంలో మచ్చ లేకుండా బతుకుతున్నానన్నారు. ఇటువంటి దుష్టపరిపాలనలో భాగం కాకూడదనే బయటికి రావాలసిన పరిస్థితి అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఒక్క వ్యవస్థ కూడా బాగుపడలేదన్నారు. ముఖ్యమంత్రి జగన్ దావోస్‌కు ఎం దుకు వెళ్లలేదని ప్రశ్నించారు. తెలంగాణ సీఎం దావోస్‌కు వెళ్లి కొన్ని పరిశ్రమలు తీసుకువచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే మన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి దావోస్‌కు ఎందుకు వెళ్లలేదో సమాధానంవ చెప్పాలన్నారు. జగన్ వద్ద భజన బృందం ఉందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం ప్రజలకు వ్యతిరేక ప్రభుత్వమని, రానున్న ఎన్నికల్లో జగన్‌కు ఇంటి కి పంపాల్సిన ఆవశ్యకత ఎంతూనాఉందన్నారు. ప్రభుత్వానికి రావాలసిన రెవెన్యూ ప్రైవేటు వ్యవస్థకు పో తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తుగ్లక్ పరిపాలన కొనసాగుతుందని స్పష్టం చేశారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి హరిప్రసాద్ మాట్లాడుతూ టీడీపీ రాష్ట్ర నాయకులు కన్నా లక్ష్మీనారయణ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ర్యాలీలో కరెంటు కట్ చేసి అంబటి అనుచరులు దాడి చేయడం హేయమని తెలిపా రు. దాడిలో కన్నా తృటిలో తప్పించుకున్నారని పోలీసుల ఎదుట దాడి జరిగినా పోలీసులు పట్టించుకున్న పాపాన రపోలేదన్నారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహారించడం సరికాదన్నారు.

వైవీయూలో అసోసియేట్ ప్రొఫెసర్లకు పదోన్నతులు

కడప (ఎడ్యుకేషన్) జనవరి 29 : వైవీయులో ప్రొఫెసర్లుగా పదోన్నతులు ప్రక్రియ నిర్వహించారు. వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసరు చింత సుధాకర్, రిజిస్ట్రార్ వైపీ వెంకటసుబ్బయ్య, ప్రిన్సిపాల్ రఘునాదరెడ్డి, రాష్ట్ర గవర్నరు నామిని జాతీయ సంస్థలు, రాష్ట్ర, రాష్ట్రేయేతర విశ్వవిద్యాలయాల సబ్జెక్టుల నిపుణులు వైవీయూలోని ఆయా సబ్జెక్టుల డీన్‌లు, అధిపతులు, ఎస్సీ ఎస్టీ ఓబీసీ నామినీల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంగ్లీషు, మేథమేటిక్స్, పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్టేషన్ కెమిస్ట్రీ, ఫిజిక్స్, బంయో టెక్నాలజీ అండ్ బయో ఇన్ఫర్మేటిక్స్ సబ్జెక్టుల్లోని అసోసియేట్ ప్రొఫెసర్లు కెరీర్ అడ్వాన్స్‌మెంటు స్కీం ద్వారా ప్రొఫెసర్లుగా పదోన్నతి కోసం హాజరయ్యారు.

విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

కడప (క్రైం), జనవరి 29 : నగరంలోని పాత కడపలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఇంట్లో అగ్ని ప్రమాదం చోటు చేసుకున్నట్లు కడప ఫైర్ స్టేషన్ అధికారి బస్విరెడ్డి తెలిపారు. పాత కడపకు చెందిన మేరీ ఇంట్లో రాత్రి విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగాయి. దాదాపు రూ.80వేల ఆస్తి నష్టం జరిగినట్లు తెలిపారు.

వ్యక్తి అరెస్టు- మద్యం స్వాధీనం

కడప (క్రైం), జనవరి 29 : కడప నగరం చిన్నచౌకు ప్రాంతంలో మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ రవికుమార్ తెలిపారు. చంద్రశేఖర్ అనే వ్యక్తి వద్ద ఇంటి బెల్టుషాపు నిర్వహిస్తుండగా సిబ్బందితో వెళ్లి అరెస్టు చేసి 30 మద్యం బాటిళ్ల స్వాధీనం చేసుకున్నట్లుతెలిపారు.

నాగుల పుట్ట గుడి విగ్రహాలు కూల్చివేత

కడప(కలెక్టరేట్), జనవరి 29: కడప తహసీల్దారు కార్యాలయం మట్టి తోలి చదును చేసే విషయంలో వెనుక ఉన్న నాగుల పుట్ట దేవాలయంలో కొన్ని విగ్రహాలు కూల్చివేశారు. దీంతో బీజేపీ నాయకులు సోమవారం కడప ఏడు రోడ్ల కూడలి వద్ద ఆందోళనకు దిగారు. బీజేపీ అసెంబ్లీ కన్వీనరు మధుసూదన రెడ్డి, నాయకులు అమర్‌నాథ్ రెడ్డి, లక్ష్మణరావు మాట్లాడుతూ హిందువుల మనోభావాలను దెబ్బ తీసే విధంగా తహసీల్దారు నాగుల పుట్ట గుడి ఆవరణంలో ఉన్న విగ్ర హాలు తొలగించడం దుర్మార్గమన్నారు. తహసీల్దారుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వడ్డెర సాధికార సమితి నియోజకవర్గ అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా శ్రీను, వెంకట్


గోగుల శ్రీను


వెంకట్

కడప (ఎర్రముక్కపల్లె), జనవరి 29 :టీడీపీ వడ్డెర సాధికార సమితి కడప నియోజకవర్గ అధ్యక్షుడిగా గోగుల శ్రీను, ఉపాధ్యక్షుడిగా బత్తల వెంకట్‌లను నియమించారు. ఈ మేరకు సోమవారం కడప నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాధవీరెడ్డి చేతుల మీదుగా వారికి నియామక పత్రాలను అందించారు. ఈసందర్భంగా మాధవీరెడ్డి మాట్లాడుతూ బీసీలకు టీడీపీలో సముచిత స్థానం ఉంటుందని, బీసీలకు అన్ని రకాలుగా మేలు జరుగుతుందంటే అది చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. అందుకే వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును గెలిపించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో బెస్తసాధికార సమితి రాష్ట్ర కన్వీనరు యాటి గిరి రాంప్రసాద్, బీసీ నాయకులు గండికోట వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల, అసోసియేషన్ నాయకుల పట్ల కక్షసాధింపు తగదు

కడప (మారుతీనగర్), జనవరి 29: ఆర్టీసీ ఉద్యోగులు, అసోసియేషన్ నాయకుల పట్ల కక్షసాధింపు తగదని ఆర్టీసీ నేషనల్ మ జ్దూర్ యూనిటీ అసోసియేషన్ కడప డిపో అధ్యక్ష, కార్యదర్శులు టి. జయరామ్, శ్రీనివాసులు, అసిస్టెంట్ సెక్రటరి కోడూరు సు బ్బారావు పేర్కొన్నారు. డీపీటీఓ నిరంకుశ పోకడలకు నిరసిస్తూ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రెండు రోజుల నిరసన కార్యక్రమంలో భాగంగా సోమవారం కడప డిపో అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండు వద్ద ఉదయం మొదటి సర్వీసు నుంచి ఎర్రబ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహించారు. కార్యక్రమంలో కడప డిపో ప్రతినిధులు దాస్, నాగరాజు, సునంద, అమరేశ్వరి, ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు అండగా సీనియర్ సిటిజన్ యాక్టు

కడప(రూరల్) జనవరి 29: వయోవృద్ధులకు, తల్లిదండ్రులకు అండగా సీనియర్ సిటిజన్ యాక్టు ఉందని అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.మనోహర్ పేర్కొన్నారు. నగరంలోని చౌడమ్మ ఓల్డేజ్ హోమ్‌లో సోమవారం న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తల్లిదండ్రులు, వయోవృద్ధులు పోషణ సంక్షేమ నియమావళి 2017ను వివరించారు. సంరక్షణ, భద్రత కల్పించవలసిన వృద్ధులను విడిచిపెట్టిన, పరిత్యాగం చేసిన శిక్షార్హులవుతారన్నారు.

'ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో చేరండి'

వేంపల్లె, జనవరి 29: వేంపల్లెలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అన్ని వసతులు ఉన్నాయని, విద్యార్థులు డిగ్రీలో చేరి సద్వినియోగం చేసుకోవాలని ఆ కళాశాల ప్రిన్సిపల్ యోగాంజనేయులు విద్యార్థులు, తల్లిదండ్రులను కోరారు. వేంపల్లె మండలంలోని వేంపల్లె జూనియర్ కళాశాల, చక్రాయపేట కస్తూరిబా పాఠశాల, ఇతర జూనియర్ కళాశాలలకు వెళ్లి డిగ్రీకళాశాలలో చేరాలని ప్రచారంచేశారు. అంతకుముందు కళాశాలలో అడ్మిషన్లకు సంబంధించి కరపత్రాలు విడుదల చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను ఉన్నత విద్య కోసం ఉపయోగించుకోవాలని కోరారు. అధ్యాపకులు పాల్గొన్నారు.

'పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజరుపై చర్యలు తీసుకోవాలి'


నిరసన తెలియజేస్తున్న సీపీఐ నాయకులు, కార్యకర్తలు

కడప (సెవెన్‌రోడ్స్), జనవరి 29 : పౌరసరఫరాల శాఖలో అక్రమాలకు పాల్పడుతున్న జిల్లా మేనేజరు అర్జున్‌రావుపై చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ వద్ద జరిగిన ఆందోళనలో చంద్ర మాట్లాడుతూ పౌర సరఫరాలశాఖ ద్వారా అందించే సరుకులు లబ్ధిదారులకు అందించకుండానే గోడౌన్ల నుంచి డీలర్లతో మిలాఖత్ అయి బ్లాక్ మార్కెట్‌కు తరలించి లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. తక్షణ మే విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహిస్తే వాస్తవాలు బయటికి వస్తాయన్నారు. ధర్నా అనంతరం జేసీకి వినతిపత్రం అందించారు. ఆరోపణలపై కడప ఆర్డీఓ మధుసూదన్‌ను విచారణకు ఆదేశించినట్లు చంద్ర తెలిపారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎంవీ సుబ్బారెడ్డి, చంద్రశేఖర్, విజయలక్ష్మి, వేణుగోపాల్, కేసీ బాదు ల్లా, భాస్కర్, మునెయ్య, వలరాజు పాల్గొన్నారు.

బ్యాంకు అభివృద్ధికి ఖాతాదారులే మూల స్తంభాలు

వీరపునాయునిపల్లె, జనవరి 29: ఆంధ్రప్రదగతి గ్రామీణ బ్యాంకు అభివృద్ధికి ఖాతాదారులు స్తంభాలని అంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రవికుమార్ అన్నారు. సోమవారం సాయంత్రం ఏపీజీబీ బ్యాంకు ఆవరణంలో బ్యాంకు మేనేజర్ రవికుమార్ బదిలీ అవుతున్న సందర్భంగా ఖాతాదారుల సమావేశం జరిగింది. అసిస్టెంట్ మేనేజర్ నాగమోహన్, ఎఫ్‌ఓ వంశి, క్యాషియర్ గీతాదర్, వీఆర్‌ఎస్ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రధానాచార్యులు చంద్రశేఖర్ రెడ్డి, బీకేఎస్ రైతు సంఘంరాష్ట్రనాయకులు మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

స్కౌట్‌మాస్టరు సేవలు అభినందనీయం

చెన్నూరు, జనవరి 29 : స్కౌట్‌మాస్టరు ఎం.వెంకటసుబ్బయ్య సేవలు అభినందనీయమని ఎంఈఓ గంగిరెడ్డి అన్నారు. సోమవారం ఆ పా ఠశాలలో స్కౌట్ మాస్టరును ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం గా ఎంఈఓ మాట్లాడు తూ గత 18 ఏళ్లుగా విద్యార్థుల్లో సేవాభావం పెరిగేటట్లు వా రిని తీర్చిదిద్దుతున్నారన్నారు. అలాంటి వ్యక్తిని సన్మానించడం శుభపరిణామమన్నారు.

మాలమహానాడు నూతన క్యాలెండరు ఆవిష్కరణ

కడప (ఎర్రముక్కపల్లె), జనవరి 29 : కలెక్టరు విజయరామరాజు చేతులమీదుగా ఏపీ రాష్ట్ర మాలమహానాడు నూతన క్యాలెండరును ఆవిష్కరించారు. ముఖ్యఅతిథులుగా రాష్ట్ర అధ్యక్షుడు జాకట విజయశేఖర్, ముఖ్య కార్యనిర్వహకులు రాయలసీమ అధ్యక్షుడు ఇల్లూరు సురేష్ హాజరయ్యారు. జిల్లా అధ్యక్షుడు జేష్టాది భాస్కర్, కార్యదర్శి పండిటి శ్రీనివాసులు, నాయకులు శిరీష, బీసీ నాయకులు భాస్కర్, ఓబులేసు, డేవిడ్ సత్యరాజ్ పాల్గొన్నారు.

ఎక్స్‌కవేటర్ సీజ్

పెండ్లిమర్రి, జనవరి 29: చిన్నదాసరి పల్లె రెవెన్యూపొలం సర్వే నెంబర్ 15లో అక్రమంగా గ్రావెల్ తవ్వుతున్న ఎక్సకవేటర్‌ను సోమవారం సీజ్ చేసినట్లు మండల తహసీల్దార్ ఉదయభాస్కర్‌రాజు తెలిపారు. ఆంధ్రజ్యోతి దినపత్రికలో మమ్మల్ని ఎవడ్రా ఆపేది అని అక్రమ గ్రావెల్ తవ్వకాలపై వార్త రావడంతో స్పందించిన తహసీల్దార్ ఆదేశాల మేరకు మండల ఆర్‌ఐ శ్రీనివాసులు సిబ్బందితో కలిసి వెళ్లి ఎక్సకవేటర్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు.

ప్రతి సమస్యనూ సకాలంలో పరిష్కరించాలి

● కమిషనర్ ప్రవీణ్‌చంద్


అర్జీలను స్వీకరిస్తున్న కమిషనర్ ప్రవీణ్‌చంద్

కడప (ఎర్రముక్కపల్లె), జనవరి 29 : కడప కార్పొరేషన్ పరిధిలో ప్రజలు స్పందనలో వచ్చిన ప్రతి సమస్యనూ సకాలంలో పరిష్కరించాలని కమిషనర్ ప్రవీణ్‌చంద్ ఆదేశించారు. సోమవారం కడప నగరం వీడియో కాన్ఫరెన్స్ హాలులో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో 62 అర్జీలు వచ్చాయన్నారు. ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 29, టౌన్‌ప్లానింగ్ 13, రెవెన్యూ 8, హెల్త్ 2, యుపీఏ 2, కడప తహసీల్దారు 1, సచివాలయ విభాగం 2, హౌసింగ్ విభాగం 5 వచ్చాయని తెలిపారు. వాటిని పరిశీలించి సంబంధిత శాఖాధిపతులకు పంపించామన్నారు. వారు క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటిని పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

అన్నమాచార్య అధ్యాపకుడికి డాక్టరేట్


మదన్‌మోహన్‌రెడ్డి

సీకేదిన్నె, జనవరి 29: అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల సహాచార్యులు సి.మదన్‌మోహన్‌రెడ్డికి విశ్వేశ్వరయ్య, సార్వత్రిక విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈయన ఆర్గిమైజేషన్ ఆఫ్ స్టెబిలైజ్డ్ అగ్రిగేట్ బేసెస్ అండ్ సబ్ బెసెస్ ఫర్ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ లో వాల్యూమ్ ఆఫ్ రోడ్స్ అనే అంశంపై చేసిన పరిశోధనకుగాను బెల్‌గావిలోని విశ్వేశ్వరయ్య సాంకేతిక విశ్వవిద్యాలయం ప్రకటించిందన్నారు. ఈయనకు గౌరవ డాక్టరేట్ రావడంపట్ల కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, యాజమాన్యం అభినందనలు తెలిపారు.

ఉల్లి ఎగుమతులపై నిషేధం ఎత్తివేయాలి


వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

కడప (నాగరాజుపేట), జనవరి 29 : ఉల్లి ఎగుమతులపై నిషేధాన్ని ఎత్తివేయాలని ఏపీ రైతు సంఘం ప్రధాన కార్యదర్శులు ఎంవీ సుబ్బారెడ్డి, పోతిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం జిల్లా సమితి ఆధ్వర్యంలో కలెక్టరు విజయరామరాజుకు వినతిపత్రం అందించారు. ప్రస్తుతం మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాలుకు రూ.10వేలు నిర్ణయించి కొనుగోలు చేయాల న్నారు. మైదుకూరు నియోజకవర్గంలో దువ్వూరు, పోరుమామిళ్ల, కాశినాయన, కలసపాడు మండలాల్లో రైతులు పెద్దఎత్తున ఉల్లిపంట వేశారన్నారు. క్వింటాకు రూ.6 వేలు ఉన్న ధర రైతులకు దిగుబడి వచ్చే సమయానికి కేవలం రూ.2వేలు మాత్రమే పలకడం వల్ల రైతులు తీవ్ర నష్టాల బారిన పడుతున్నారన్నారు. ఎకరానికి రూ.60వేల నుంచి 70వేలు పెట్టుబడి పెట్టిన ఉల్లి రైతులకు పెట్టుబడులు కూడా రాకుండా అప్పులు మాత్రం మిగులుతున్నాయన్నారు. దీని వల్ల రైతులు అప్పులబారిన పడి కొట్టుమిట్టాడుతున్నారన్నారు. కావున ప్రభుత్వం జోక్యం చేసుకుని క్వింటాలుకు కనీసం రూ.10వేలు ధర నిర్ణయించి కొనుగోలు చేస్తే అన్నదాతలు అప్పుల ఊబిలో నుంచి బయటపడే అవకాశం ఉందన్నా రు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాలచంద్రయ్య, రామ్మోహన్‌రెడ్డి, జిల్లా సమితి సభ్యులు రామాంజనేయరెడ్డి, భద్రయ్య, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'తూనికలు- కొలతల్లో మోసాలకు పాల్పడితే చర్యలు'


తూకాలను క్రాస్ చెక్ చేస్తున్న అధికారులు

కడప (చిన్నచౌకు), జనవరి 29 : వ్యాపారులు తూనికలు, కొలతల్లో మోసాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తూనికలు కొలతల శాఖ అసిస్టెంటు కంట్రోలర్ రవీందర్‌రెడ్డి, ఇన్స్‌పెక్టరు రమేష్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం కడప స్థానిక రైతు బజారులోని కూరగాయల మార్కెట్‌లో తనిఖీలు నిర్వహించారు. ముందుగా తూనికలను చెక్ చేసి కాలపరిమితి అయిపోయిన టాకాలకు సీల్ వేసి రెన్యువల్ స్టాం పింగ్ చేశారు. తూనికల్లో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో టెక్నికల్ అసిస్టెంట్ బలరామిరెడ్డి, ప్రవీణ్, అన్వర్, మహేశ్ సిబ్బంది పాల్గొన్నారు.

పెన్షనర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి


నిరసనలో పాల్గొన్న పెన్షనర్లు

కడప (ఎర్రముక్కపల్లె), జనవరి 29 : సుదీర్ఘకాలం ప్రజలకు, ప్రభుత్వాలకు వారధులుగా నిలిచి పదవీ విరమణ చేసిన ప్రభుత్వ పెన్షనర్స్ తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని రాష్ట్ర జేఏసీ ఉప కార్యదర్శి హృదయరాజ్ పేర్కొన్నారు. సోమవారం కడప నగరం కలెక్టరేట్ ఎదుట పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి నెలా 1వ తేదీన పెన్షనర్లకు మంజూరు చేయమని సమావేశాల్లో చెప్పినా ప్రభుత్వం పెడచెవిన పెడుతుందని ఆవేద నవ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సుబ్బారెడ్డి, ఎన్జీఓ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసులు, రవికుమార్ మాట్లాడుతూ తగ్గించిన క్వాంటం బెనిఫిట్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపల్ మస్తాన్, బాలసుబ్రమణ్యం శ్రీనివాసులు, పెద్దన్న, బాలయల్లారెడ్డి, వెంకటయ్య, లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంటు నాగమునిరెడ్డి, కోశాధికారి నగేష్ పాల్గొన్నారు.

టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడికి సత్కారం


రఘురామరాజును సత్కరిస్తున్న దృశ్యం

కడప (మారుతీనగర్), జనవరి 29:రాష్ట్రంలోని టీఎన్‌టీయూసీ అనుబంధ సంఘాలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సంబంధిత రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు రాష్ట్ర వ్యాప్త బస్సు యాత్ర చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా సోమవారం రాత్రి యాత్ర కడప ఆర్టీసీ బస్టాండు వద్దకు చేరింది. కడప డిపో కార్మిక పరిషత్ గౌరవ అధ్యక్షుడు, పరిషత్ నాయకులు ఆయన్ను సత్కరించారు. బస్సు యాత్ర కడపకు చేరుకోగానే వై.జంక్షన్ నుంచి బస్టాండు మార్గం వరకు ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. గొట్టుముక్కల టీఎన్‌టీయూసీ జెండాను ఆవిష్కరించారు. కార్మిక పరిషత్ నాయకులు పురుషోత్తం, రాజారెడ్డి, ఖాజాపీర్, నారాయణ, యానాదిరాజు, తిమ్మారెడ్డి, శివశంకర్ రమణ పాల్గొన్నారు.

సింహాద్రిపురం ఎస్‌ఐగా అనిల్‌కుమార్


బాధ్యతలు చేపట్టిన అనిల్‌కుమార్

సింహాద్రిపురం, జనవరి 29: సింహాద్రిపురం మండల నూతన ఎస్‌ఐగా అనిల్‌కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనిల్‌కుమార్ గతంలో రేణిగుంట రైల్వేలో ఎస్‌ఐగా విధులు నిర్వహించారు. ఆయన బదిలీపై సింహాద్రిపురం ఎస్‌ఐగా నియమితులయ్యారు. కాగా గతంలో ఇక్కడ ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న ఎస్కే రోషన్ సీఐగా పదోన్నతిపై అనంతపురం జిల్లాకు వెళ్లారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ అనిల్‌కుమార్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామన్నారు. గ్యాంబ్లింగ్, జూదం, అక్రమ మద్యం అమ్మకాలు, మట్కా వంటి వాటిపై ఉక్కుపాదం మోపుతామన్నారు.

పెండింగులో ఉన్న వేతనాలు తక్షణం చెల్లించాలి


కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

కడప (సెవెన్‌రోడ్స్), జనవరి 29 :పెండింగులో ఉన్న వేతనాలను తక్షణం చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జి.వేణుగోపాల్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ కేసీ బాదుల్లా విజ్ఞప్తి చేశారు. సోమవారం కలెక్టరు కార్యాలయం వద్ద ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే స్వీపర్లతో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 11 నెలలుగా రాగిజావా, గుడ్డు ఉడకబెట్టినందుకు నెలకు రూ.3వేలు ఇస్తామని ఇవ్వలేదని, తక్ష ణమే చెల్లించాలని, స్వీపర్స్ కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం నాడు నేడు కింద వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నా అందులో పనిచేస్తున్న స్వీపర్ల సంక్షేమం విస్మరించడం బాధాకరమన్నారు. అనంతరం జేసీ గణేశ్‌కు వినతిపత్రం అందించారు.

ఆధునిక యంత్రాలతో వ్యవసాయం చేస్తే మంచి దిగుబడి

వల్లూరు, జనవరి 29 : వ్యవసాయాన్ని ఆధునిక యంత్రాలతో చేస్తే దిగుబడి లభిస్తుందని కృషి విజ్ఞాన శాస్త్రవేత్తలు, ఊటుకూరు, మహానంది వ్యవసాయ కళాశాల సిబ్బంది విద్యార్థులు తెలిపారు. సోమవారం మండల పరిధిలోని దుగ్గాయపల్లె గ్రామంలో రైతు సదస్సు నిర్వహించారు. కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఎ.వీరయ్య, డాక్టర్ మురళీక్రిష్ణ, శాస్త్రవేత్త సునీల్‌కుమార్ తెగుళ్ల, నివారణపై వివరించారు.

రైతుల మాటున దళారీల దందా..!

- రాత్రి 7 నుంచే నాలుగురోడ్ల కూడలిలో ట్రాఫిక్ జామ్
- రైతుల నుంచి కొనుగోలు
- ఆపై దళారీల వ్యాపారం
- ఇదీ బద్వేలు కూరగాయల మార్కెట్ దుస్థితి



పోరుమామిళ్ల రోడ్డులో కూరగాయలు అమ్ముతున్న దళారీలు

బద్వేలు రూరల్, జనవరి 29 : సమాజంలో కష్ట పడ్డ వాడు బాగుపడతాడో లేదో కానీ దళారీ మాత్రం రెండు చేతుల్లా ఆర్జిస్తున్నాడు. ఏ విషయంలో అయినా సరే.. దళారీ వ్యవస్థ ప్రథమ స్థానంలో నిలిచి సమాజంలో అన్ని రంగాల్లో వేళ్లానుకుని పోయింది. అలాంటి దళారీ వ్యవస్థ రైతులు పండించే కూరగాయలపైన కూడా పడింది. కూరగాయలను మార్కెట్‌కు తెచ్చే రైతుల నుంచి కొనుగోలు చేసి కూరగాయల మార్కెట్ బయటే దళారీలు వ్యాపారం చేయడంతో నాలుగురోడ్ల కూడలి నుంచి పోరుమామిళ్ల రోడ్డులోని జిల్లా పరిషత్ హైస్కూలు వరకు నిత్యం రాత్రి 7గంటల నుంచి 10గంటల వరకు ట్రాఫిక్ సమస్య ఏర్పడి ఆ దారిన ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

రైతుల నుంచి దళారీల కొనుగోలు..: బద్వేలు చుట్టూ రైతులు తాము పండించిన కూరగాయలను విక్రయించేందుకు పట్టణంలోని కూరగాయల మార్కెట్ వద్దకు వసారు. గతంలో మార్కెట్‌లోని దుకాణదారులకు విక్రయించడం లేదంటే ఇతరులకు విక్రయించేవారు. ప్రస్తుతం రాత్రి 7గంటలకు రైతులు కూరగాయల మార్కెట్ వద్దకు రాగానే అరగంట లోపు దళారీలు రైతుల వద్ద నుంచి కూరగాయలు కొనుగోలు చేసి తమ వెంట తెచ్చుకున్న ఎలక్ట్రానిక్ కాటాల ద్వారా విక్రయాలు కొనసాగిస్తున్నారు. దీంతో రైతులనుకుని కూరగాయలు కొనేందుకు వచ్చే ప్రజలతో పూర్తిగా ట్రాఫిక్ స్తంభించి రాత్రి 7 తరువాత ఆ దారిన వెళ్లాలంటే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

రైతులు ఏ సమయంలో క్రయ విక్రయాలు కొనసాగించాలి..: రైతులు తాము పండించిన కూరగాయలను మార్కెట్‌కు తీసుకువచ్చి రాత్రి 12 నుంచి తెల్లవారే లోపు దుకాణదారులు, లేదంటే ఇతరులకు విక్రయించి గతంలో వెళ్లిపోతుండేవారు. అయితే రాను రాను సమయం మారి రాత్రి 7గంటలకే మార్కెట్‌కు రావడంతో ఈ సమయాన్ని దళారీలు వినియోగించుకుని రైతుల వద్ద నుంచి తక్కువ ధరలకు కాయగూరలు కొని విక్రయాలు సాగిస్తూ లాభాలు ఆర్జిస్తున్నారు.

రైతు బజారు లేకపోవడమే సమస్య..: బద్వేలు పట్టణం చుట్టూ గ్రామీణ ప్రాంతాల్లో కాయగూరలు పండించే రైతులు ఉన్నారు. అయితే వారు తాము పండించిన కూరగాయలను హోల్‌సేల్‌గా కానీ, రిటైల్‌గా కానీ అమ్ముకునేందుకు వారికి ఒక స్థానమంటూ ఇంత వరకు అధికారులు కానీ, పాలకులు కానీ ఏర్పాటు చేయలేక పోయారు. రైతు బజారు కనుక ఏర్పాటు చేసి ఉంటే రైతులు అమ్ముకునేందుకు వీలుంటుంది. తద్వారా కాస్త ఆదాయం కూడా పెరిగే అవకాశం ఉంటుంది. ఇప్పటికైనా రైతులు దళారీల చేతుల్లో మోసపోకుండా రైతు బజారు ఏర్పాటు చేస్తే మంచిదని పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలు కోరుతున్నారు. రైతులు పండించిన పంటలు తాజాగా ఉండి, ధర తక్కువకు లభిస్తాయి కాబట్టి రైతు బజారు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని పలువురు పేర్కొంటున్నారు.

ప్రముఖ న్యాయవాది టీడీపీలో చేరిక



న్యాయవాది కామనూరు శ్రీనివాసులును పార్టీలోకి ఆహ్వానిస్తున్న పుట్టా సుధాకర్‌యాదవ్

మైదుకూరు, జనవరి 29 : పట్టణంలోని ప్రముఖ న్యాయవాది కామనూరు శ్రీనివాసులు సోమవారం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. సోమవారం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పుట్టా సుధాకర్‌యాదవ్ న్యాయవాది శ్రీనివాసులు ఇంటికి చేరుకొని ఆయనకు పార్టీ కండువా కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, నాయకులు బీయన్ శ్రీనివాసులు, కటారు క్రిష్ణ, ధనపాల రవీంద్ర, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నేడు త్యాగరాజస్వామి గ్రామోత్సవం

ప్రొద్దుటూరు టౌన్, జనవరి 29 : త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాల సందర్భంగా మంగళవారం గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు గ్రామ నాయీబ్రాహ్మణులు తెలిపారు. 30వ తేదీ సాయంత్రం 3 గంటలకు గ్రామంలోని ఆంజనేయస్వామి గుడి వద్ద నుంచి వేంకటేశ్వర స్వామి గుడి వరకు గ్రామోత్సవం జరుగుతుందని, భక్తులు పాల్గొనాలని కోరారు.

ఈకేవైసీ తప్పక చేయించుకోవాలి

ముద్దనూరు జనవరి29:మండలంలో రబీ సీజన్‌లో పంట సాగు చేసిన రైతులు తప్పక ఈకేవైసీ తప్పక చేయించుకోవాలని ఏవో వెంకటకృష్ణారెడ్డి తెలియజేశారు. మండలంలో 1406 మంది రైతులు 3289 ఎకరాల్లో పంటసాగు చేసినట్లు తెలిపారు.ఇప్పటి వరకు 567 మంది రైతులు 1459 ఎకరాలకు ఈకేవైసీ చేసుకున్నారన్నారు. మిగిలిన రైతులు తప్పక ఈకేవైసీ చేయించుకోవాలని తెలిపారు.

ఉచిత పశువైద్య శిబిరానికి విశేష స్పందన

ముద్దనూరు జనవరి29: మండల పరిధి చెన్నారెడ్డి పల్లె గ్రామంలో వాటర్ షెడ్ సహకారంతో సోమవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. అందులో భాగంగా ముద్దనూరు పశువైద్యశాల ఏడీ శ్రీనివాస ఆధ్వర్యంలో కొత్త పశువుల బోను ఏర్పాటు చేశారు. అలాగే నట్టల నివారణ మందు తాపించారు. మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది సూర్యబాబు, రామచంద్రారెడ్డి,పార్థసారథి, వీరేంద్ర, నాగయ్య పాల్గొన్నారు.

ఎంపీడీవో మైథిలీరెడ్డి బదిలీ

కాశినాయన జనవరి29: కాశినాయన మండల ఎంపీడీవోగా పనిచేస్తున్న బి.మైథిలీరెడ్డిని ప్రభుత్వం చిత్తూరు జిల్లాకు బదిలీ చేసింది. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఆమెను పక్క జిల్లాకు బదిలీచేయడం జరిగిందని కార్యాలయ వర్గాలు తెలిపాయి. జిల్లా అధికారుల అనుమతితో ఒకటి, రెండు రోజుల్లో రిలీవ్‌కానున్నట్లు మైథిలీరెడ్డితెలిపారు.

మహిళలకు చెక్కుల పంపిణీ

మైదుకూరు, జనవరి 29 : పట్టణంలోని జడ్పీ హైస్కూల్ మైదానంలో సోమవారం ఎమ్మెల్యే రఘురామిరెడ్డి మహిళలకు వైయస్సార్‌ఆసరా 4వ విడత చెక్కులను పంపిణీ చేశారు. మైదుకూరు మండలంతో పాటు మున్సిపాలిటీ పరిధిలోని 1243 మహిళా స్వయం సహాయక సంఘాలకు గాను 8,99,98 కోట్లు మెగా చెక్కును సంఘం మహిళలకు అందచేశారు. మండల, మున్సిపాలిటీ అధికారులు నాయకులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు స్థలాలు కేటాయిస్తాం

బద్వేలు, జనవరి29: ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విభిన్న ప్రతిభావంతులకు అర్హులందరికీ పట్టాలు ఇస్తామని ఆర్డీవో ఆకుల వెంకటరమణ హామీ ఇచ్చారు. సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయం నందు సీపీఐ ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులకు స్థలాలు కేటాయించాలని ధర్నా చేయడం జరిగింది. కాగా ఈ మేరకు ఆర్డీవో హామీ ఇవ్వడంతో వారు ధర్నాను విరమించారు. సీపీఐ జిల్లా సమితి సభ్యులు వెంకటరమణ, పి.బాలు, ఏరియా కార్యవర్గ సభ్యుడు రవికుమార్, వికలాంగుల సంఘం నాయకులు రఫీ, ఖదీర్ పాల్గొన్నారు.

అభ్యర్థి ఎవరో చంద్రబాబు ప్రకటిస్తారు

మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి

ప్రొద్దుటూరు, జనవరి 29: ప్రొద్దుటూరు టీడీపీ అభ్యర్థి ఎవరనేది చంద్రబాబు ప్రకటిస్తారని జిల్లా అధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి తెలిపారు. ఎవరంటే వారు ప్రకటిస్తూ పార్టీ శ్రేణులను గందరగోళం చేయొద్దన్నారు. సోమవారం స్థానిక అన్నాక్యాంటీన్‌లోని సీఎం సురేశ్‌నాయుడు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు ప్రకటిస్తే తప్ప మరెవ్వరు చెప్పినా చెల్లదన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వీఎస్ ముక్తియార్ మాట్లాడుతూ పార్టీ ప్రకటించాక అందరం కలిసి అభ్యర్థి ఎవ్వరైనా గెలిపించుకుంటామన్నారు. మాజీ ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, న్యాయవాది గుర్రప్ప, నల్లబోతుల నాగరాజు, ఖలీల్ డాక్టర్‌గౌస్ తదితరులు పాల్గొన్నారు.

అలాగే.. వరదరాజులరెడ్డి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, టీడీపీ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఇన్‌చార్జులు తప్ప అభ్యర్థులు ఎవ్వరూ లేరని అన్నారు. పొత్తులో ఉన్న పార్టీలతో అవగాహనా ఒప్పందం పూర్తయ్యాక అభ్యర్థి ఎవ్వరో ప్రకటిస్తారని అన్నారు.

మంచినీటి సౌకర్యం కల్పించాలి



వినతిపత్రం అందిస్తున్న సుందరయ్యకాలనీవాసులు

బద్వేలు రూరల్, జనవరి 29 : మున్సిపల్ పరిధిలోని సుందరయ్యకాలనీలో తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సంబంధిత అధికారులు తాగునీటి సౌకర్యం కల్పించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి శ్రీను డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట కాలనీవాసులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం కార్యాలయ ఏవోకు వినతిపత్రం అందించారు . కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని, ఆంజనేయులు, బాలగురవయ్య, రాయప్ప, బాలస్వామి, లక్ష్మీదేవి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

కమిషనరుగా జబ్బార్ మియా



మైదుకూరు, జనవరి 29 : మైదుకూరు మున్సిపల్ కమిషనరుగా బి జబ్బార్‌మియా సోమవారం బాధ్యతలు చేపట్టారు. చిత్తూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారిగా ఉన్న ఆయన బదిలీపై మైదుకూరుకు వచ్చారు.

ఇళ్ల స్థలాల ఆక్రమణపై చర్యలు తీసుకోవాలి



ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

ప్రొద్దుటూరు టౌన్, జనవరి 29 : అమృతానగర్‌లో ఇళ్ల స్థలాల ఆక్రమణపై చర్యలు తీసుకోవాలని ఏపీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ తెలిపారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏపీఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానుకింద దస్తగిరమ్మకు 2009లో ప్రభుత్వం 1707వ నంబర్ ప్లాట్ కేటాయించిందన్నారు. ఇటీవల ఆమె ఇల్లు నిర్మించుకోవడానికి వెళితే సర్పంచ్ వర్గీయులు అడ్డంకులు సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. దీనితో ఆమె తహసీల్దార్‌ను ఆశ్రయించగా మరొక ప్లాట్ కేటాయించారని, అక్కడ కూడా ఇల్లు కట్టుకోవాలంటే రూ.30వేలు ఇవ్వాలని బెదిరిస్తున్నారని తెలిపారు. అమృతానగర్‌లో ఎవరు ఇల్లు కట్టుకోవాలన్నా సర్పంచ్ వర్గీయులకు రూ.30వేల నుంచి రూ.50వేలు చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఉందని పేర్కొన్నారు. సర్పంచ్ వర్గీయుల ఆక్రమణలపై కలెక్టర్ విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నారాయణ స్వామి, దాసరి రాజేశ్వరి, పెద్దరాజు, సుబ్బరాయుడు, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అమృతనగర్‌లో మౌలిక వసతులు కల్పించాలి

ప్రొద్దుటూరు , జనవరి 29 : కొత్తపల్లె పంచాయతీ అమృతనగర్‌లో ప్రజలు దుర్భర పరిస్థితుల్లో జీవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం తహసీల్దారు కార్యాలయం వద్ద అమృతనగర్‌లో మౌలిక వసతులైన రోడ్లు కాలువలు వేయాలని డిమాండ్‌చేశారు. మురుగు కుంటలమధ్య దోమలు విషపురుగుల మధ్య జీవిస్తున్నామన్నారు. అనంతరం తహసీల్దారు నజీర్‌అహ్మద్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ సహాయ కార్యదర్శి షరీఫ్, ఆటో శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కూనవారిపల్లెలో 30 కుటుంబాలు టీడీపీలో చేరిక



పుట్టా సమక్షంలో టీడీపీలో చేరిన కూనవారిపల్లె గ్రామస్థులు

ఖాజీపేట, జనవరి 29: మండల పరిధిలోని కూనవారిపల్లెలో మండల అధ్యక్షులు లక్ష్మీరెడ్డి ఆధ్వర్యంలో ఆర్.సుబ్బిరెడ్డి, ఆర్.చంద్రహాసరెడ్డి, చిన్నారెడ్డి, పలు కుటుంబాలు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి సుధాకర్‌యాదవ్ సమక్షంలో టీడీపీలో చేరారు. సోమవారం ఈ సందర్భంగా వారు బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్.సురేంద్రారెడ్డి, గురివిరెడ్డి, రామచంద్రారెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, శివకుమార్ రెడ్డి, మండల నాయకులు పిచ్చినాయుడు, ఫరూక్, సుబ్బయ్య, మల్లికార్జున రెడ్డి, వెంకటసుబ్బయ్య, నాగశివారెడ్డి, కదిరుల్లా, జలీల్, పుల్లయ్యనాయుడు, రామానాయుడు, గంగిరెడ్డి, కృష్ణారెడ్డి, బండి వెంకటేష్, నాగార్జునయాదవ్, చిన్నా పాల్గొన్నారు.

తొలగించిన డస్ట్‌బిన్‌ను తిరిగి ఏర్పాటు చేయాలి



రోడ్డుపై పడవేసిన వ్యర్థాలు

జమ్మలమడుగు, జనవరి 29: జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని బొల్లవరం రామయ్య వీధిలో చెత్త వేయడానికి గ్రామ పంచాయతీ అధికారులు పెద్ద డస్ట్‌బిన్ ఏర్పాటు చేశారు. గతంలో గ్రామ పంచాయతీగా ఉన్నప్పటి నుంచి ఆ వీధిలో ప్రధాన రోడ్డు పక్కన పెద్ద డస్ట్‌బిన్ ఉండేదన్నారు. రెండు రోజుల క్రితం జమ్మలమడుగు మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తూ బదిలీపై వెళ్లిన కమిషనర్ వెంకటరామిరెడ్డి ఉన్న డస్ట్‌బిన్‌ను తొలగించేశారని మహిళలు ఆరోపించారు. తిరిగి అదేస్థానంలో డస్ట్‌బిన్ ఏర్పాటు చేయాలని లేనిచో అక్కడ పందులు చేరి వ్యర్థాలన్నీ రోడ్డుపైకి వచ్చేలా చేస్తున్నాయన్నారు.

కమ్మవారిపల్లెలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ



భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో టీడీపీ నేతలు

పోరుమామిళ్ల, జనవరి 29 : మండలంలోని రంగసముద్రం పంచాయతీ పరిధిలోని కమ్మవారిపల్లెలో సోమవారం బద్వేలు టీడీపీ ఇన్‌చార్జ్ బొజ్జ రోశన్న సతీమణి అరుణ రాజీ బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ నిర్వహించారు. టీడీపీ ఎన్నికల మేనిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలు ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బద్వేలు మార్కెట్ యార్డుమాజీ ఛైర్మన్ చెరకూరి చెన్నరాయుడు, టీడీపీ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కల్వకూరి చిన్నవెంకటసుబ్బయ్య, హబీబున్నీసా, కల్వకూరి రమేష్ నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ గెలుపు తథ్యం : వరద



ఈశ్వర్‌రెడ్డి నగర్ ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి

ప్రొద్దుటూరు ,జనవరి 29 : వైసీపీ ఎన్ని జిమ్మిక్కులుచేసినా ప్రొద్దుటూరులో టీడీపీ గెలుపు తథ్యం అని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పేర్కొన్నారు.సోమవారం ఈశ్వర్‌రెడ్డి నగర్‌లో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా పార్టీ ముందస్తు మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకుడు నంద్యాల కొండదారెడ్డి మాజీ ఎమ్మెల్సీ బచ్చలపుల్లయ్య, నాగమునిరెడ్డి, స్థానిక నేతలు సాంబశివుడు, మాజీఎంపీటీసీ షామీర్ ,షరీఫ్, ఖాసీం, సుబ్బరాయుడు, నిజాం, మహబూబ్ షరీఫ్, పల్లేటిరాముడు, గంగాధర్ మాజీ కౌన్సిలర్లు వద్ది బాలుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సేవా దృక్పథం అలవర్చుకోవాలి



సర్వే చేస్తున్న విద్యార్థులు

ప్రొద్దుటూరు టౌన్, జనవరి 29 : విద్యార్థులు సేవాదృక్పథం అలవర్చుకోవాలని రాణితిరుమలదేవి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి.చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. సోమవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బొజ్జవారిపల్లెలో యువతపై సర్వే నిర్వహించారు. యువత విద్య, ఉద్యోగాలు, 15-29 ఏళ్లలోపు వయసు ఉన్న కుటుంబ సభ్యుల వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటేశ్వరరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.



సోమవారం కడపలోని జయరాజ్ గార్డెన్‌లో ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న బద్వేలు నియోజకవర్గ నాయకురాలు విజయజ్యోతి

ఆకృతి షాపింగ్ మాల్‌లో భారీ అగ్నిప్రమాదం



వస్త్రదుకాణంలో మంటలు ఆర్పుతున్న ఫైర్ ఇంజన్

ప్రొద్దుటూరు,జనవరి 29 : ప్రొద్దుటూరు పట్టణం కొర్రపాడురోడ్డులోని ఆకృతి షాపింగ్‌మాల్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. సోమవారం ఉదయం 8.30 గంటలకు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయి ఈ ప్రమాదం జరిగినట్లు అగ్నిమాపక అధికారి రఘునాథ్ తెలిపారు. ఈ ప్రమాదంలో మంటలను అదుపుచేయడానికి జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, మైదుకూరు నుంచి మూడు ఫైర్ ఇంజన్‌లతో సిబ్బంది దాదాపు మూడు గంటల పాటు శ్రమించిందన్నారు. ఈ ప్రమాదంలో దాదాపు కోట్ల రూపాయలలో సరుకు, ఫర్నీచర్ కూడా కాలిపోయిందని ఆకృతి ప్రొప్రైటర్ అవ్వారు హరికృష్ణ తెలిపారు. ఈ ప్రమాదంలో జరిగిన నష్టంపై ఇంకా పూర్తి స్థాయిలో అంచనాలు రావాల్సివుందని అగ్నిమాపక అధికారి తెలిపారు.

ప్రొద్దుటూరు మున్సిపల్ కమిషనర్‌గా మల్లికార్జున

ప్రొద్దుటూరు , జనవరి 29 : ప్రొద్దుటూరు మున్సిపల్ కమిషనర్‌గా వి.మల్లికార్జున నియమితులయ్యారు. ఈయన గుంతకల్లు మున్సిపల్ కమిషనర్‌గా ఉంటూ బదిలీపై ప్రొద్దుటూరుకు వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న కమిషనర్ పత్తిపాటి వెంకట రమణయ్య గుంతకల్లు కమిషనర్‌గా బదిలీపై వెళ్లారు. ఆమేరకు సోమవారం కమిషనర్ మల్లికార్జున మున్సిపల్ కార్యాలయానికి వచ్చి బాధ్యతలు స్వీకరించారు. కాగా మున్సిపల్ చైర్‌పర్సన్ భీముని పల్లె లక్ష్మీదేవిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

వైసీపీ ఓటమికి సిద్ధంగా ఉండాలి



శ్రీనివాసనగర్ ప్రచారంలో పాల్గొన్న మౌనికారెడ్డి

ప్రొద్దుటూరు,జనవరి 29 : వైసీపీ ఓటమికి సిద్ధంగా వుండాలని టీడీపీ ఇన్‌చార్జ్ ప్రవీణ్‌రెడ్డి సతీమణి మౌనికారెడ్డి పేర్కొన్నారు. సోమవారం శ్రీనివాసనగర్‌లో బాబుష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రవీణ్‌రెడ్డి సోదరి హరితారెడ్డి, వార్డు ఇన్‌చార్జులు మస్తాన్ గోలే, కోగటం నాయబ్, కరీముల్లా, గఫార్, నూర్, తాటిశ్రీను.ఆవుల దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండోలో విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ చూపిన విద్యార్థులు

మైదుకూరు, జనవరి 29 : రెండు రోజులుగా బెంగళూరులో జరుగుతున్న 6వ నేషనల్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీల్లో మైదుకూరు విద్యార్థులు తమ ప్రతిభను చూపారు. స్థానిక సెయింట్‌జోసఫ్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు క్లబ్ మాస్టర్ జిలాని బాష ఆధ్వర్యంలో పోటీలలో పాల్గొనగా, అండర్ 30 విభాగంలో ఎన్. అక్షర, ఎల్ భద్రినాథ్, హర్షవర్ధన్, అండర్ 40లో ఎస్.వెంకట సంజయ్, ఎస్ రుహాన్, అండర్ 50లో ఎస్.రబ్బాని, ఎస్. బ్లెస్సీలు తమ ప్రతిభ చూపారు. కాగా నాలుగు బంగారు పతకాలు, రెండు వెండి, 1 కాంస్య పతకాలు సాధించారు. కాగా ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో విద్యార్థులను పలువురు అభినందించారు.

వ్యాపారులను మోసపుతుచ్చున్న ఎమ్మెల్యే రాచమల్లు : ప్రవీణ్



ప్రొద్దుటూరు , జనవరి 29 : మాజీ ఎమ్మెల్యే కాబోతున్న రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మళ్లీ ఎమ్మెల్యే కావడానికి ప్రొద్దుటూరులో వస్త్ర వ్యాపారులను మోసపుచ్చుతున్నారని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రవీణ్‌రెడ్డి విమర్శించారు. సోమవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఎంఆర్ షాపింగ్ మాల్‌కు ట్రేడ్ లైసెన్సు ఇచ్చిందెవరన్నారు. మున్సిపల్ అధికారులకు, ఎమ్మెల్యేకు తెలియకుండానే లైసెన్సు మంజూరు చేశారా అని ఎద్దేవచేశారు. షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి ముందే ఎమ్మెల్యేను కలిసివుంటారు కదా అప్పుడు ఎందుకు చెప్పలేదన్నారు. వ్యాపారస్తులు పెట్టిన మీటింగ్‌లో కార్పొరేట్ సంస్థలు పెట్టకుండా మున్సిపాలిటీలో తీర్మాణం చేసి ప్రభుత్వానికి పంపుతామని ప్రకటించడం వ్యాపారులను మోసపుచ్చడం తప్ప మరొకటి కాదన్నారు. ప్రొద్దుటూరులో వ్యాపారులకు జరిగే అన్ని అనర్థాలకు ఎమ్మెల్యే నే బాధ్యుడన్నారు.ఎమ్మెల్యే మోసాలగురించి నేరుగా శివాలయం సర్కిల్లో పోలీసుల ఆధ్వర్యంలో చర్చిస్తామా అన్నారు.

విద్యార్థులు వృత్తి విద్యలో కూడా రాణించాలి

కాశినాయన జనవరి 29: విద్యతోపాటు వృత్తివిద్యలోకూడా విద్యార్థులు రాణించాలని నర్సాపురం మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ సౌమ్య పేర్కొన్నారు. సోమవారం ఒకేషనల్ ఎడ్యుకేషన్‌లో భాగంగా మోడల్ పాఠశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు కడపలోని కేఎల్ఎం ఇంజనీరింగ్ కాలేజీని సందర్శించారు. ఈసందర్భంగా ఐటీ, ఎలక్ట్రానిక్ కోర్సులను అభ్యసించడంవలన విద్యార్థులు ఎలాంటి ప్రయోజనాలు పొందగలుగుతారో కళాశాల యాజమాన్యం విద్యార్థులకు అవగాహన కల్పించింది. ఈకార్యక్రమంలో వృత్తివిద్యా ఉపాధ్యాయులు బి.శ్రీనివాస్,సయ్యద్,మదార్ సాహెబ్ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎండిన వరినాట్లను పరిశీలించిన శాస్త్రవేత్తలు



ఎండిన వరినాట్లను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

చాపాడు, జనవరి 29: మండలంలోని పల్లవోలు, ఖాదర్‌పల్లె, చాపాడు గ్రామాలలో ఎండిన వరినాట్లను కడప ఏరువాక శాస్త్రవేత్తలు శ్రీనివాసాచారి, భగవతి ప్రియ సోమవారం పరిశీలించారు. ఈ పైరును సాగు చేసేందుకు రైతులు ఉపయోగించిన నీటిని ల్యాబ్‌కు టెస్టింగ్‌కోసం పంపిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రస్తుతానికి రైతులు పొలంలో రెండు సెంటీమీటర్ల లోతు నీటిని నిలువ ఉంచాలన్నారు. నీటిని పూర్తిగా పొలం నుంచి తీసి వేయవద్దన్నారు. పాలిసీడ్ పురుగుల మందును పిచికారీ చేయాలని వారు రైతులకు సూచనలు ఇచ్చారు. ఏవో మ్యాగి,గోపిరాం, గిరిధర్‌రెడ్డి, సుబ్బరాయుడు పాల్గొన్నారు.